జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 27 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 322 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:45 AM , సూర్యాస్తమయం : 06:19 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

### బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్

ఢాకా,జనవరి26(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్-బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి.

మిగతా1 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

### బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు

హైదరాబాద్,జనవరి26(ప్రజాజ్యోతి): సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా

మిగతా 2లో..



# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

- వేడుకులల ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్
- 'యాక్సియమ్-4' కెప్టెన్ శుభాంశు శుక్లాకు అశోకచక్ర ప్రదానం



న్యూఢిల్లీ,జనవరి26: దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు

మిగతా 2లో..

## భారత్‌కు ప్రపంచదేశాల శుభాకాంక్షలు

### చైనా, రష్యా, అమెరికా తదితర దేశాల సందేశాలు

న్యూఢిల్లీ,జనవరి26(ప్రజాజ్యోతి): భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. చైనా, రష్యా, అమెరికా, ఫ్రాన్స్, ఈయూ, ఇరాన్, నేపాల్, ఆస్ట్రేలియా, భూటాన్ మొదలైన దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈసందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు.

మిగతా 2లో..

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో

# పెరిగిన ఇమేజ్

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





హైదరాబాద్,జనవరి26(ప్రజాజ్యోతి): భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం

మిగతా 2లో..

## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ

# పునరంకితం కావాలి

### సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి

### గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్,జనవరి26(ప్రజాజ్యోతి): దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు

మిగతా 12లో..



## స్వాతంత్ర ఉద్యమ చరిత్రలేని

# బిజెపి పార్టీ

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్

హైదరాబాద్,జనవరి26(ప్రజాజ్యోతి): స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ

మిగతా 12లో..



## రాజ్యాంగాన్ని కాలరాసిన

# ఇందిర

- అదేబాటలో కాంగ్రెస్ పాలకులు
- బీజేపీ కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్



హైదరాబాద్,జనవరి26(ప్రజాజ్యోతి): రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు

మిగతా 12లో..

## కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

### పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు

ములుగు,జనవరి26(ప్రజాజ్యోతి): తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు పేలి 10 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కర్రెగుట్టల్లో మావోయిస్టుల కదలిక, ఐఈడీలు అమర్చినట్లు భద్రతా సంస్థలకు విశ్వసనీయ సమాచారం అందడంతో

మిగతా 12లో..

## చైనా మాంజాకు మరొకరు బలి

### కూకట్‌పల్లి వద్ద మెడకు చుట్టుకుని బాలిక మృతి

హైదరాబాద్, జనవరి26(ప్రజాజ్యోతి): కూకట్‌పల్లిలో నిషేధిత చైనా మాంజా ఒక నిండు ప్రాణాన్ని బలిగొంది. సంగారెడ్డి జిల్లా కాజీపల్లికి చెందిన తండ్రి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి బైక్‌పై కూకట్‌పల్లికి వస్తుండగా, వివేకానందనగర్ జాతీయ

మిగతా 12లో..

## సింగరేణి కుంభకోణంపై

# నిగ్గుతేల్చాల్సిందే

- కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది
- సింగరేణి వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తోంది
- యధేచ్ఛగా సాగుతున్న సింగరేణి భారీ కుంభకోణం
- కుంభకోణంపై సమగ్ర, లోతైన విచారణ జరిపించాలి
- బాధ్యులపై వెనువెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి
- సింగరేణి కుంభకోణంపై బీఆర్ఎస్ ఆగ్రహం
- నేడు గవర్నర్‌ను కలవనున్న బీఆర్ఎస్ బృందం
- సిఎం రేవంత్ రెడ్డి, బట్టి, మంత్రుల పాత్రపై ఫిర్యాదు!
- సాక్షాధారాలతో కూడిన నివేదిక ఇవ్వనున్న బీఆర్ఎస్

హైదరాబాద్,జనవరి26(ప్రజాజ్యోతి): సింగరేణి కుంభకోణం అంశంపై నేడు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలవనున్నది. తెలంగాణలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ముఖ్యంగా సింగరేణి సంస్థలో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని యథేచ్ఛగా లూటీ చేస్తోందని, ఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రేపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పార్టీ ప్రతినిధి బృందం

మిగతా 2లో..



## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ది ధృతరాష్ట్రపాత్ర

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి
- బీఆర్ఎస్ కార్యకర్తలకు కేటీఆర్ పిలుపు
- బీఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు

హైదరాబాద్,జనవరి26(ప్రజాజ్యోతి): స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో

మిగతా 2లో..

# సంపాదకీయం

## విచారణలో కాలయాపనలు దేనికోసం?

ప్రభుత్వాలు నడుపుతున్న వ్యక్తులకు , పార్టీలకు జవాబుదారీతనం లేకుండా పోయింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల తో సమస్యలను పక్కదారి పట్టించేస్తున్నారు. ప్రధానంగా ఇది తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. సమస్యలను, అవినీతిపై పరస్పర విమర్శలు చేసుకుంటూ ఇది వారి వ్యక్తిగత వ్యవహారంగా ప్రచారం చేసుకునే రీతిలో ప్రవర్తిస్తున్నారు. ఎపిలో టిడిపి, వైసిపి, తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పరిస్థితి ఇలాగే ఉంది. పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటట్డం ద్వారా ఈ పార్టీలు పబ్బం గడుపుకునే పరిస్థితి దాపురించింది. నిజానికి ఈ వ్యవహారంపై అంటే అవినీతి ఆరోపణలపై కేంద్రం ప్రేక్షకపాత్ర వహిస్తోంది. బిఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రెండేళ్లు దాటినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. విచారణల తోనే కాలం గడిచింది. కేంద్ర ప్రభుత్వ టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ఫోన్ ట్యాపింగ్ తీవ్ర నేరంగా పరిగణించాలి. బిఆర్ఎస్ పాలనా కాలంలో చాలా మంది ఫోన్ సంభాషణలను రికార్డు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగత గోప్యతను హరించివేశారు. వాటి ఆధారాలను తుడిచిపెట్టారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తాము కూడా బాధితులమే అని చెప్పుకొంటున్నారంటే ఏ స్థాయిలో టెలిఫోన్ ట్యాపింగ్ దుర్వినియోగమయిందో అర్థం చేసుకోవచ్చు. ఇందుకు కవిత పదేపదే ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుత దర్యాప్తుతో సత్వర న్యాయం కాదుకదా, అసలు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని అంటున్నారు. ప్రతిపక్షాలతోపాటు జర్నలిస్టులు, ఇతర ప్రముఖుల సంభాషణలు విని వారి కదలికలను తెలుసుకోవడం ద్వారా కేసీఆర్ వారిని కట్టడికి యత్నించారు. అధికారాన్ని కూడా నిలుపుకోవడానికి ఈ నీచయత్నానికి పాల్పడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడం కోసం టెలిఫోన్ ట్యాపింగ్‌ను సాధనంగా వాడుకున్నట్లు బయటపడింది. కెటిఆర్ విచారణలో ఇదే ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. ఈ వ్యవహారంపై రెండేళ్లుగా విచారణ జరుగుతోంది. ఇంకెంత కాలం విచారణ జరుపుతారన్నది తెలియదు. సుప్రీంకోర్టు కూడా ఇటీవల ఒక సందర్భంలో ఇంకెంతకాలం అన్న విసయాన్ని ప్రస్తావించింది. టెలిఫోన్ ట్యాపింగ్‌పై అవసరమైన ఆధారాలు ఇప్పటికే ప్రభుత్వానికి లభించాయి. కావాలనుకుంటే ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోవచ్చు. అయినా విచారణను సాగదీస్తున్నారు. బహుశా కేసీఆర్, సంతోష్‌రావును కూడా త్వరలో విచారణకు పిలవవచ్చని అంటున్నారు. విచారణ ఎంత ఎక్కువ కాలం సాగితేస్తే అంతగా లబ్ది పొందాలని ప్రభుత్వం చూస్తున్నదా అన్నది కూడా తెలియాల్సి ఉంది. ఇదే అదనుగా ట్యాపింగ్ విచారణకు హాజరైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలెట్టారు. వేధింపుల కోసం, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు ఈ విచారణలను కనసాగిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే వీలైనంత త్వరగా ముగించడం, దోషలును శిక్షలకు గురి చేయడం అవసరం. గతంలో జరిగిన తప్పులపై చర్యలు తీసుకొనే విధంగా విచారణ సాగాలి. త్వరగా ముగించాలి. అలాకాకపోతే ఇదంతా అధికార విపక్షాల మధ్య నడిచే డ్రామాగా పరిగణించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే విమర్శలు చేయడం మొదలెట్టారు. అతీగతీ లేకుండా విచారణలు సాగుతూ ముఖ్య నాయకులను విచారణల పేరిట పిలుస్తూ పోవడంవల్ల ప్రజలు సహజంగానే వారి విమర్శలను విశ్వసిస్తారు. టెలిఫోన్ ట్యాపింగ్ విచారణ సాగినంత కాలం బీఆర్ఎస్ నాయకులు సింగరేణి వంటి విషయాల్లో ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుతానికి టెలిఫోన్ ట్యాపింగ్ విషయమే హాట్ టాపిక్ అయింది. త్వరలో మరో వివాదం తెరపైకి రావొచ్చు. అప్పుడు ఇది కూడా తెర మరుగవుతుంది. ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఎంతో సమయం పట్టదు. అది సింగరేణి విషయమైనా, టెలిఫోన్ ట్యాపింగ్ విషయమైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. ప్రభుత్వాలు బలంగా కోరుకున్న సందర్భాలలో విచారణలు వేగంగా పూర్తవుతాయి. శిక్షలు కూడా అంతే వేగంగా పడతాయి. రాజకీయ క్రీడలో భాగమైనప్పుడు మాత్రమే విచారణలు సాగుతూనే ఉంటాయి. ఆరోపణలు, విమర్శలు వెల్లువెత్తుతూనే ఉంటాయి. ఎదురుదాడి వ్యూహాలు పదునెక్కుతాయి. ఇక సింగరేణిపై అటు కేంద్రం.. ఇటు రాష్ట్ర ప్రభుత్వం విషం చిమ్ముతున్నాయి. చరిత్రలో ఎన్నడూ లేని నిబంధనలు పెడుతూ ఆ సంస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే రెండు బొగ్గు గనులను కేంద్రం వేలం ద్వారా అమ్మి ప్రైవేట్‌కు ద్వారాలు తెరువగా.. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదేబాటలో నడుస్తున్నది. ఓవర్ బర్డెన్ పనులకు 'సైట్ విజిట్' నిబంధనను ముందుగా తెచ్చి, ఆ తర్వాత నైని బొగ్గు బ్లాక్‌లో ఏకంగా బొగ్గు ఉత్పత్తి ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు భట్టి తదితరలుఉ రంగంలోకి దిగారని అంటున్నారు. సింగరేణి చేతిలో ఉండాల్సిన ఈ గనిని 25 ఏండ్ల పాటు ప్రైవేట్ కంపెనీల చేతుల్లో పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది. అంటే పేరు మాత్రమే సింగరేణిది, గనిపై పూర్తి అధికారాలు ప్రైవేట్ సంస్థకే ఉంటాయని అర్థం చేసుకోవాలి. ఇలా స్వరాష్ట్రంలో సిరులు కురిపించిన సింగరేణి.. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్ణయాలతో తన అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇటీవల చేర్చిన నిబంధనలు, పరిణామాలను నిశితంగా గమనిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్న సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం కనిపిస్తున్నది. సంస్థలో ఇప్పటివరకు ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గుపై కప్పబడి ఉండే ఓబీ పనులు మాత్రమే ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇక నుంచి ఓబీతో పాటు బొగ్గు వెలికితీత పనులు ప్రైవేట్ వ్యక్తుల చేతికి వెళ్లనున్నాయి. సింగరేణికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్‌లో కొత్తగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎండీవో పేరిట టెండర్లను పిలువడంతో ఇక నుంచి ఈ బ్లాక్‌లో అన్ని పనులు ప్రైవేట్ వ్యక్తులే చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందువల్ల విచారణలో పారదర్శకత ఉండాలి. ట్యాపింగ్ కావచ్చు. సింగరేణి కావచ్చు నిజాలు చెప్పనప్పుడే ప్రజల్లో నిలబడతారు. లేకుంటే కనుమురుగ అవుతారు. పాలకులు విచారణల పేరుతో కాలయాపన చేయకుండా నిజాలు నిగ్గుతేల్చాల్సి ఉంది.

## సింగరేణి కుంభకోణంపై
# నిగ్గుతేల్చాల్సిందే




మొదటిపేజీ తరువాయి..

గవర్నర్‌ను కలవాలని నిర్ణయించుకుంది. ఈ భేటీ సందర్భంగా, సింగరేణిలో జరిగిన అవినీతికి సంబంధించిన పూర్తి ఆధారాలు, లోతైన వివరాలతో కూడిన సమగ్ర నివేదికను బీఆర్ఎస్ నేతలు గవర్నర్‌కు సమర్పించనున్నారు. సింగరేణి వంటి ప్రతిష్టాత్మక సంస్థలో జరిగిన ఈ భారీ కుంభకోణంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, వారి కుటుంబ సభ్యులు, ఉప ముఖ్యమంత్రి మరియు పలువురు మంత్రులు నేరుగా భాగస్వాములయ్యారని పార్టీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేయనున్నారు. రాష్ట్ర సంపదను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, ఇంతటి భారీ స్కామ్‌లో భాగస్వాములైన ముఖ్యమంత్రికి, ఇతర మంత్రులకు పదవిలో కొనసాగేందుకు నైతిక, రాజ్యాంగ పరమైన హక్కు లేదని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. ఇదే అంశాన్ని గవర్నర్‌కు తెలియజేయనున్నది. నేడు జరగబోయే ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన ముఖ్య ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొని గవర్నర్‌కు తమ నిరసనను తెలియజేయనున్నారు.

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో
# పెరిగిన ఇమేజ్

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ. 251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ. 1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ. 40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ. 2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ. 5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకులు

మొదటిపేజీ తరువాయి..

ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా



చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని అడుగుపెట్టిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో గౌరవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ఆమె ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు యాక్సియమ్-4 మిషన్ చేపట్టిన సమయంలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అసాధారణ ధైర్యంతో పాటు ఆయన సంకల్పానికి గౌరవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 2025 జూన్‌లో 'యాక్సియమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లా అడుగుపెట్టారు. దాదాపు 18 రోజుల పాటు ఆయన అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పని చేస్తుందనే అంశాలపై ఆయన వీడియో చిత్రీకరించారు. అలాగే అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై సైతం ఆయన అధ్యయనం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)ను సందర్శించిన తొలి భారతీయుడిగావ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా రికార్డుకెక్కారు. భారత్ సొంతంగా చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు ఎంపికైన మరో వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ రెండో అత్యున్నత శౌర్య పురస్కారం 'కీర్తి చక్ర'ను అందజేశారు.

## భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీ-ఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్‌లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

## భారత్‌కు ప్రపంచదేశాల శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి..

'భారత్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. చైనా, భారత్ ఎప్పటికీ మంచి పొరుగువారిగా,స్నేహితులుగా ఉంటాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలను, సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని ఎదురుచూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సందేశమి÷-చారు. భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్య దేశం యూఎస్‌ల మధ్య చరిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. రక్షణ, ఇంధనం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో భారత్ అమెరికాల మధ్య సహకారం మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాం. రాబోయే రోజుల్లో ఉమ్మడి లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూదిల్లీ అంతర్జాతీయ అజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ది ధృతరాష్ట్రపాత్ర

మొదటిపేజీ తరువాయి..

సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు




ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### కార్యాలయాల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం




**ఖానాపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో ఘనంగా వేడుకలు జరిగాయి ఎమ్మార్వో కార్యాలయంలో సుజాత రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో రమాకాంత్ పోలీస్ స్టేషన్లో సీఐ అజయ్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ వంశీ మాధవ్ మార్కెట్ కమిటీలో చైర్మన్ భూషణ్ ఆత్మ కమిటీలో తోట సత్యం మండల విద్యా కార్యాలయంలో ఎంఈఓ సంధ్యారాణి ఐసిడిఎస్ లో సిడిపిఓ శ్రీలత అటవి శాఖలో ఎఫ్డిఓ శివకుమార్ విద్యుత్ శాఖలో ఏఈ రాంసింగ్ మున్సిపాలిటీలో కమిషనర్ సుందర్ సింగ్ ప్రెస్ క్లబ్లో సీనియర్ జర్నలిస్టు మంత్రరాజం దేవేం దర్‌తో పాటు ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రైవేటు పాఠశాలలు ప్రధానోపాధ్యా యులు కరెస్పాండెంట్లు ప్రిన్సిపాల్‌లు యువజన,కుల సంఘాల్లో ఆటో మెకానిక్ టూవీలర్స్ యూనియన్ లతో పాటు ఆయా కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి వామపక్ష పార్టీ కార్యాలయంలో త్రివర్ణ పథకాలను ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో సాంస్కృత కార్యక్రమాలు తోపాటు ఆటల పోటీలను నిర్వహించుకొని బహుమతులు బహుకరించడం జరిగింది.

## 77వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజక వర్గంలోని ఉట్నూర్ మండలం కేంద్రంలోగల ఐటీడిఏ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లా డుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది, వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, ఐటిడిఏ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్లేట్ పాఠశాలలో రక్తదాన శిబిరం




**జన్నారం, జనవరి 26 (ప్రజాజ్యోతి) :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం రోజున జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్సై గొల్లపల్లి అనూష జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి నందు నాయక్ లు ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సుమారు 50 మందిగా పైగా పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎలాంటి అనారోగ్యాలు దరి చేరవని ఆరోగ్యవంతుల వుతారని ఒకరికి ప్రాణం పోసిన వాల్లమ్ అవుతామని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని రక్త దానం చేయడం వల్ల మరింత ఆరోగ్యవంతంగా ఉత్సాహవంతంగా ఉంటామని అన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, స్లేట్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ అనే థీమ్ అందరినీ ఆకట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ గ్రూప్ ఆఫ్ ఫౌండర్ ఏనుగు సుభాష్ రెడ్డి, స్లేట్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీదేవి ఉపాధ్యాయులు కృష్ణ, కిరణ్, సంతోష్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద పాఠశాలలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద ఆంగ్లము పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు మాత్రమే క్రీడా పోటీలు పెట్టడం కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు భక్త ప్రహ్లాద, వెంకటేశ్వర కళ్యాణం తో పాటుగా రిటైర్డ్ హెచ్ఎం రామ్ రెడ్డి చేసిన మాట్లాడే బొమ్మ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ రామ్మోహన్ , ఎస్సై అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, ఉప సర్పంచ్ లింగన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సయ్య లు హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జిలు తిరుపతి, మహేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అన్నగా అండగా ఉంటా

### ప్రమాద బీమా పథకాన్ని చేయించిన బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్





**ఖానాపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** రాత్రింబవళ్లు కష్టపడి ఆటో నడుపుతున్న రక్షణ లేని డ్రైవర్ కుటుంబాలకు ఒక అన్నలా అండగా ఉండి ఆదుకుంటామని నిర్మల్ జిల్లా ఖానాపూర్ అసెంబ్లీ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ అన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లతో సమావేశమై సొంత ఖర్చులతో ఇన్సూరెన్స్ ప్రమాద బీమా పథకాన్ని చేయించారు. దీనికి సంబంధించిన పత్రాలతో పాటు ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు ఫోటోలు తీసుకువచ్చి తమ కార్యాలయంలో ఎంత మంది ఆటో డ్రైవర్ కుటుంబాలు ఉన్న ప్రమాద బీమా చేయించుకోవా లన్నారు కేవలం ప్రమాదంలోనే చనిపోతే నె కాకుండా ఏదైనా అంగవైకల్యం కలిగిన ఐదు లక్షల మేరకు ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుందని తెలిపారు.

ఏదో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కాకుండా న్యూ ఇండియా జెనెరల్ ఇన్సూరెన్స్ ప్రభుత్వ కంపెనీ ద్వారానే చేయిస్తున్నామని డ్రైవర్లకు తెలిపారు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం వల్ల ఆటో డ్రైవర్ల బ్రతుకులు రోడ్డుకిర్చారని వీరికి భరోసా కల్పించినట్లుగా నెలకు పదివేల చొప్పున ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఆటో డ్రైవర్ మరణం కలచివేసింది, జాన్సన్ నాయక్ :**

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ జిలకర శ్రీనివాస్ మృతి చెందడం తనను కలచివేసిందని ఎప్పనుండు అనుకున్న ఈ పథకాన్ని గత వారం క్రితం అమలు చేసినట్లయితే మరణించిన డ్రైవర్ కుటుంబానికి మేలు కలిగేదని అందుకే గణతంత్ర దినోత్సవం సందర్భం అయినా, ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఈ పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని అనిపించి సమావేశం ఏర్పాటు చేశామన్నారు ఎన్నికల్లో రాజకీయాలి తప్ప పనులు చేసేందుకు అవసరం లేదని దయచేసి ఆటో డ్రైవర్ అన్నలు అందరూ భీమా చేయించుకోవాలని కోరారు డిగ్రీ చదివే రోజుల్లో తాను కూడా పాకెట్ మని కోసం ఆటో డ్రైవర్ చేశానని అన్నారు.గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన ఈ ప్రాంతం పైనే మక్కువతో అహర్నిశలు కృషి చేసి అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నానని ప్రాణం ఉన్నంతవరకు ఖానాపూర్ కె అంకితమగుతానని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు రాజ గంగన్న గౌరీకర్ రాజు మాజీ మార్కెట్ చైర్మన్ సక్కరం శ్రీనివాస్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వాల్సింగ్ మాజీ పిఏసిఎస్ ఉపాధ్యక్షులు కరిపే శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రవణ్ సుమన్ గడ్డం రవీందర్ డాక్టర్ ఖాజా కొక్కుల ప్రదీప్ దివాకర్ తోట సునీత చల్ల చంద్రహాస్ సుద్దాలమహిపాల్ సంద రాకేష్ ఆటో యూనియన్ నాయకులు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు జాన్సన్ నాయక్ ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా చేయించడం పట్ల యూనియన్ డ్రైవర్లు హర్షం వెలిబుచ్చారు.

## దేశ భవిష్యత్తును నిర్మించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి-ఎమ్మెల్యే బొజ్జు పటేల్

### లిటిల్ హాన్స్ స్కూల్స్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




**జన్నారం,జనవరి26(ప్రజాజ్యోతి) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అలాగే దేశ భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హాన్స్ స్కూల్ మరియు శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలు వేడుక మాత్రమే కాదని, త్యాగాల స్మరణ, బాధ్యతల గుర్తు, భవిష్యత్తు పట్ల ఒక నిశ్చయమైన ప్రతిజ్ఞగా నిలుస్తుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం, ప్రజలే పరిపాలించుకునే సమాఖ్య స్ఫూర్తితో, దృఢ, అదృఢమైనదిగా విశిష్టమైన రాజ్యాంగం మనదని అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుని ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్,మాజీ జెడ్పిటిసి ఎర్రచంద్రశేఖర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్ మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఫసి ఉల్లా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మన గ్రామం మన గ్రామపంచాయతీ అభివృద్ధి - సర్పంచ్ బాపూజీ

- దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలి
- భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలను ప్రతి పౌరుడు గౌరవించాలి
- సరండి గ్రామపంచాయతీ సర్పంచ్:మొహార్లే బాపూజీ





**ఆసిఫాబాద్,జనవరి 26 (ప్రజాజ్యోతి) :** జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, 77వ ఘనతంత్ర దినోత్సవాన్ని సంబురాలతో వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీలో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ మొహార్లే బాపూజీ గ్రామ ప్రజలందరికి హృదయ పూర్వక ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను ప్రజలకు తెలిపారు. సర్పంచ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం మనకు అందించిన స్వేచ్ఛ, హక్కులు, బాధ్యతలను గుర్తు చేసుకునే ఘనతంత్ర దినోత్సవము అని అన్నారు.మన గ్రామం మన గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు ఏ కష్టనష్టాలు ఎదురయిన తమ వెంటే పరిష్కారానికి అండగా ఉంటామని బరోసాన్ని కల్పించారు.జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం గణనీయంగా ఘనంగా జరిగింది. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలను ప్రతి పౌరుడు గౌరవించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ బాపూజీ యువకులకు గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడమే గణతంత్ర దినోత్సవానికి నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రజలకు, గ్రామ యువకులకు సూచించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించగా, దేశభక్తి నినాదాలతో గ్రామమంతా దేశ భక్తిని చాటుకుంది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పలు బహుమతులను సర్పంచ్ అందించారు. మిఠాయిలను పంచారు. ఘనంగా గణతంత్ర దినోత్సవం జరిగిందని సర్పంచ్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో,గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ ముందుండలని పలువురు భావించారు.పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయం త్వరలో నిర్మిస్తాం. గ్రామపంచాయతీ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చాను. గ్రామపంచాయతీ అభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి పనులు. తాను ఉన్నంత వరకు అభివృద్ధికి బాటలు:సర్పంచ్ బాపూజీ. గ్రామపంచాయతీ అభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి పనులు ఉంటాయని సర్పంచ్ మొహార్లే బాపూజీ సభలో మాట్లాడారు.. త్వరలోనే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మిస్తామన్నారు, పనులు, ముహూర్తం మొదలు పెడతామని సర్పంచ్ తెలిపారు.గతంలో ఏం జరిగిందో కానీ తాను ఉన్నంత వరకు అభివృద్ధికి బాటలు వేస్తానని ఆకాంక్షించారు. గెలుపొందిన వార్డు మెంబర్ల,గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామస్తులు సమక్షంలో ఘనంగా మొదటి గ్రామ సభను నూతన సర్పంచ్ మొహార్లే బాపూజీ రమణీయంగా జరిపించారు.మొదట్లోనే లోటుపాట్లను ఆయన భర్తీ చేస్తూ గ్రామ సభను విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. గ్రామాభివృద్ధి కోసమే గ్రామ సభ నిర్వహించామని వాంకిడి మండల సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహార్లే బాపూజీ అన్నారు.గతంలో పాలకుల విపత్తుల్లో కొరవడిన పనులను ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామపంచాయతీని అభివృద్ధి దిశగా ముందుకు అన్నీ రంగాలలో ముందుకు నడిపించాలనే లక్ష్యంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని సర్పంచ్ విధివిధానాలని వ్యక్తం చేశారు. ఉపాధి పథకం పక్కదారి పట్టకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేయించాలని కోరారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ముందస్తు ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తాను తెలిపారు. ఆర్థిక సంవత్సరం చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఆమోదం కోసం గ్రామసభను నిర్వహించినట్లు తెలిపారు.ముఖ్యంగా గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు నిధుల కొరత వెంటాడుతోందని సంకోసించారు.తాను సర్పంచ్ ఉన్నంతకాలం గ్రామపంచాయతీ అభివృద్ధికి లోటుపాట్లను సరిదిద్దుకొంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.గ్రామ పునర్వైభవం తీసుకొస్తున్నానన్నారు. నార్లాపూర్, సరండి గ్రామాలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పనులపై సభలో పలువురు భిన్నంగా చర్చించారు. గ్రామపంచాయతీ రోడ్లన్ని, మురుగు డ్రైనేజి కాలువలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగేలా చూస్తానన్నారు. తానే స్వయంగా ఉండి పనులు చేపించాలని పలువురు గ్రామస్తులు సభలో తమ అభిప్రా యాలను వ్యక్తం పరిచారు. ప్రజలు రోడ్ల మరమ్మతు, డ్రైనేజీ, వీధి లైట్లు, ఉపాధి పనులు, తదితర వంటి అవసరాలపై సభలో వినిపించారు. ప్రజల సమస్యలను విన్న నూతన సర్పంచ్ మొహార్లే బాపూజీ తక్షణ పరిష్కా రాలకు మార్గాన్ని నిర్దేశిస్తూ.. హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం ప్రజలు రోడ్లు, డ్రైనేజీ, వీధి వెలుగులు, ఉపాధి, తదితర అభివృద్ధి పనులపై ఈ సభ గ్రామపంచాయతీ అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన సర్పంచ్ పేర్కొన్నారు.నూతన సర్పంచ్ కర్తవ్యాన్ని విన్న గ్రామస్తులు సర్పంచ్ భావానికి సగర్వంగా ఆధారిత పలికారు. గ్రామాభివృద్ధికి తోడుంటూ.. పనులు ముమ్మరంగా చేయాలని లోటుపాట్లను సరిదిద్దాలని సభలో పలు అంశాలను చేయాల్సిన బాధ్యత పనులను నెరవేర్చాలని ప్రజలు వెల్లడిం చారు. గ్రామస్తులు, గ్రామపంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ జనవరి 26(ప్రజా జ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రూ.10 లక్షలతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, ఎంపిడిఓ, ఎమ్మార్వో, ఐకెపి అధికారులు, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నానక్ సింగ్, మాజీ సర్పంచ్ రమణ, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, పండరీ, రాథోడ్ సురేందర్, ప్రతాప్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## భీమా జీవితానికి ధీమా

- గణతంత్ర వేడుకల్లో బీమా బాండ్లు అందజేత
- ఉదారత చాటుకున్న అబ్దుల్లాపూర్ సర్పంచ్



**లోకేశ్వరం జనవరి 26 (ప్రజాజ్యోతి) :** ప్రతిరోజు ఏదో ఒక పని చేస్తూ రాత్రింబవళ్లు కష్టపడుతున్న గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు భీమా ఇన్సూరెన్స్ చేయించి ఉదారత చాటుకున్నారు ఆ సర్పంచ్ వివరాల్లోకి వెళితే లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన దడిగ జయలలిత భోజన్న గ్రామపంచాయతీలో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్లకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇన్సూరెన్స్ తన సొంత నిధులతో పోస్ట్ ఆఫీస్ లో రాయల సుందరం ఇన్సూరెన్స్ చేయించి 10 లక్షల ప్రమాద బీమాను చేయించారు కాలక్రమేనా ఏదైనా అపాయం జరుగుతే కుటుంబ సభ్యులకు ఎంతో మేలు చేస్తుందని బీమా జీవితానికి బీమా తోడు ఉంటుందని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో హాజరైన ఆడే గజేందర్

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని




**నేరడిగొండ జనవరి 26 (ప్రజాజ్యోతి) :** నేడు నేరడిగొండ మండలంలోని గుత్పాల మినీ గురుకులంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మినీ గురుకులంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అలా దేశ భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఆడే గజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్పాల సర్పంచ్ పెందూర్ లక్ష్మీబాయి, ఉప సర్పంచ్ రమా సురేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవంలో మున్సిపల్ ఉద్యోగులకు కలెక్టర్ అభిలాష అభినవ్‌చే ప్రశంస పత్రాలు



**ఖానాపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్మల్ జిల్లాలో జరిగిన వేడుకల్లో ఖానాపూర్ కు చెందిన పలువురు ఉద్యోగులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చే ఉత్తమ ఉద్యోగ ప్రశంస పత్రాలను అందుకున్నారు ఖానాపూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న దాదే రామకృష్ణ ఆర్.ఓ ధీరజ్ పట్వారి జూనియర్ అసిస్టెంట్ శ్యామల సీనియర్ అకౌంటెంట్ కాగా పారిశుద్ధ ఉత్తమ కార్మికుడిగా నాగరాజు లకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ మెరకు మున్సిపల్ సిబ్బందితోపాటు కమిషనర్ సుందర్ సింగ్ ఉద్యోగులను అభినందించారు.

## అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్

నాగర్ కర్నూల్ జనవరి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,



నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక శాసనసభ్యులు కూచికుళ్ళ డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రసంగిస్తూ,నాగర్‌కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని, ఈ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలంటే అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం మరియు సహకారం ఎంతో అవసరమని అన్నారు. గత ఒక సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను కలెక్టర్ వివరించారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లి అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులు, అనాధికారులు స్వాతంత్ర సమరయోధులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -జాతీయ జెండాను ఆవిష్కరించిన డాక్టర్ మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 26 (ప్రజా జ్యోతి): 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అడ్ హాక్ కమిటీ, మఖ్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనకులతో కలిసి భరతమాత, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూజలు నిర్వహించి డాక్టర్ మణికంఠ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్



మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మనకంటూ ఒక సొంత పాలన వ్యవస్థ చట్టం లేదు అందుకే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి అధ్యక్షతన మన దేశానికి రాజ్యాంగం రూపొందిచడం జరిగింది. ఇది కేవలం ఒక పుస్తకం కాదు,ఇది కోట్లాది మందికి కుల మత భేదాలు లేకుండా స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయం హక్కులును కల్పించిన గొప్ప రాజ్యాంగం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ఒక్కటే కాదు ప్రతి పౌరిడు హక్కులను సమానత్వాన్ని కాపాడుకొని హక్కులను పొందాల్సిన బాధ్యత మన అందరిపైన ఎంతైనా ఉంది అన్నారు.

అదే సిద్ధాంతంతో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాజకీయంలో యువకులకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీని ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై యువకులు ప్రశ్నించేందుకు మంచి అవకాశం కల్పిస్తున్నారని ఆయన అన్నారు. దేశం కోసం, మన సనాతన ధర్మం కోసం, ధర్మరక్షణకై నేటి యువత ముందుకు రావాలని పదేపదే మా పార్టీ అధినేత యువతకు పిలుపునిస్తున్నారని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు రామన్ గౌడ్,బాల్ రెడ్డ,శివ,భీమేష్,పరిశురాం,ఉమేష్,ఉప్పరపల్లి నరసింహ,గణేశ్,శివ,ప్రవీణ్,సాయి,నరేష్ గౌడ్, అనజనేయులు,అఖిల్ గౌడ్,వినోద్ గౌడ్,కిరణ్ వీరేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ జనవరి 26 ప్రజా జ్యోతి

పట్టణ కేంద్రం పరిధిలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్న మాజీ ఎమ్మెల్యే వీరం హర్షవర్ధన్ రెడ్డి. జెండా ఆవిష్కరణ జరగకముందు బైకు ర్యాలీగా పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం దగ్గర చేరుకొని అంబేద్కర్కు పూలమాలలు సమర్పించి అనంతరం అక్కడి నుండి



ర్యాలీగా బయలుదేరి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు సమర్పించి పక్కన ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి అక్కడి నుండి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి అనంతరము అక్కడ నుండి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో భారతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జెండా ఆవిష్కరణ కార్యక్రమం భాగంగా విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు విద్యార్థులకు పంపిణీ చేశారు. స్వతంత్రం రావడానికి ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి మనకు స్వతంత్రం తెచ్చిన మహనీయులను స్మరించుకుంటూ నినాదాలు పలుకుతూ ఈరోజు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి జాతీయ జండా వందనం అభివందనాలు తెలిపారు.

## "అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం":జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల జనవరి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా జోగులాంబ గద్వాల జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం 77వ,గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకు ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులను, పుర ప్రముఖులను,అధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం రూపుదిద్దుకోవడానికి భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగం రూపొందించి 1950 జనవరి 26న అమలులోకి తీసుకువచ్చి,దేశాన్ని గణతంత్ర దేశంగా మార్చారని తెలిపారు. భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించేందుకు కృషి చేసిన జాతిపిత మహాత్మాగాంధీతో



పాటు స్వాతంత్ర సమరయోధులు,అమరవీరులు,రాజ్యాంగ నిర్మాతలకు జోహార్లు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనలో భాగంగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఆయా సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పౌరులు పథకాల ప్రయోజనాలను పొందుతున్నారని చెప్పారు.సమాజంలో అందరికీ స్వేచ్ఛ,సామాజిక న్యాయం,సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో ఆడపడుచులు,ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.ఇప్పటిదాకా జోగులాంబ గద్వాల జిల్లాలో 2,61,46,000 మంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి,రూ.99.14 కోట్లు విలువైన లబ్ది పొందినట్లు తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ పథకంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో 13,450 మందికి వైద్య సేవలు అందించామని, దీనికి రూ.36.87 కోట్లు వ్యయము చేయడం జరిగిందన్నారు.తెలంగాణలో "రైతు పంట ఋణమాఫీ"పథకంను 18.07.2024న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో 58,113 రైతులకు సంబంధించిన పంట ఋణాలు రూ.513.99 కోట్లు మాఫీ చేయబడ్డాయని తెలిపారు."రైతు భరోసా"పథకం ద్వారా ఎకరాకు రూ.12,000 చొప్పున రైతులకు పంటలకు ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తోందన్నారు.ఈ పథకం కింద జోగులాంబ గద్వాల జిల్లాలో 1,69,299 రైతులకు రూ.268.84 కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయినట్లు చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి వానాకాలంలో 86 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 14,200 రైతుల నుంచి 97,165 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి, రూ.232.13 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ కింద 29.50




కోట్లు జమ చేశామని తెలిపారు.జిల్లాలో 1 లక్ష 87 వేల 327 రేషన్ కార్డుదారులకు,6,65,317 మంది సభ్యులకు జనవరి 2026లో 4,174 టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయబడిందని తెలిపారు.పేద,బడుగు



వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు "ఇందిరమ్మ ఇండ్లు" పథకం ప్రారంభించబడిందని చెప్పారు.జిల్లాలో ఇప్పటివరకు 6,405 ఇండ్లు మంజూరు చేయబడగా,43 ఇండ్లు పూర్తయ్యాయని,మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు.అల్పాదాయ వర్గాల కోసం 2024 మార్చిలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే ఇంటికి ఉచిత వెలుగులు అందజేయడం జరుగుతోందని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 86,243 ఇండ్లకు లబ్ధి చేకూరగా,రూ.2.01 కోట్ల సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు.ఆడబిడ్డల కోసం ప్రారంభించిన మహాలక్ష్మీ పథకంలోని "500 రూపాయలకే వంట గ్యాస్"కార్యక్రమం 2024 ఫిబ్రవరి 27న ప్రారంభమైనట్లు తెలిపారు.ఈ పథకం ద్వారా జిల్లాలో 95,857 మంది లబ్ధి పొందారన్నారు.ఈ పథకానికి ప్రభుత్వం రూ.8.02 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు.జిల్లాలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తుండగా,ప్రజలు ప్రతివారం పెద్ద సంఖ్యలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం అందిన అర్జీలపై తక్షణం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల, సివిల్ పనుల కోసం 460 పాఠశాలల్లో కమిటీలను ఏర్పాటు చేశామని,450 పాఠశాలలకు పారిశుద్ధ్య నిర్వహణ నిధులు కూడా మంజూరు చేయబడ్డాయని తెలిపారు.సమగ్ర భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేసి,భూ లావాదేవీలను సులభతరం చేసిందని పేర్కొన్నారు.ప్రభుత్వ భూములను రక్షించడమే కాక,దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.జిల్లా పోలీసులు శాంతి భద్రతలు పరిరక్షిస్తూ, ప్రజల్లో నమ్మకాన్ని పెంచి,జిల్లాలో పలు నేరాలు తగ్గించినట్లు తెలిపారు.తెలంగాణలో ప్రజా సంక్షేమానికి,అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి,అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు,యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అందిస్తోందని తెలిపారు.అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా గద్వాల బాల భవన్,వివిధ పాఠశాలల చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులకు,సిబ్బందికి జిల్లా కలెక్టర్,ఇతర అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు.జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.208.87 కోట్ల విలువైన బ్యాంకు రుణాల చెక్కును అందజేశారు.ఎన్జీసి (నేషనల్ గ్రీన్ కోర్) ఆధ్వర్యంలో గ తేదాది నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ కాంపిటీషన్ నిర్వహించగా జిల్లాలోని ధరూర్ జెడ్పిహెచ్ఎస్,గద్వాల ప్రభుత్వ బాలుర,ప్రాక్టీసింగ్, విశ్వేశ్వరయ్య పాఠశాలల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నందుకు సంబంధిత డైరెక్టర్ నుంచి పంపించిన ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలను ఆయా పాఠశాలల యాజమాన్యాలకు అందజేశారు.అలాగే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## "రాజ్యాంగ విలువలే పోలీస్ శాఖకు మార్గదర్శకం":జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు

గద్వాల జనవరి 26(ప్రజా జ్యోతి ప్రతినిధి): 77వ,గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ,రాజ్యాంగ విలువలే పోలీస్ శాఖకు మార్గదర్శకమని,క్రమశిక్షణ,నిబద్ధతే పోలీస్ బలమని స్పష్టం చేశారు.సోమవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా గౌరవ వందనం స్వీకరించి, అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులకు అందరికీ 77వ,గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పతక ఆవిష్కరణ గావించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,"జనవరి 26 భారతదేశ చరిత్రలో అత్యంత గర్వకారణమైన దినం.మన దేశ ప్రజలు తమకోసం తామే రచించుకున్న రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమలులోకి తెచ్చుకున్న రోజు అని అన్నారు.భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ అతి ముఖ్యమైనది భారత రాజ్యాంగం.ఈరోజు



మనమందరం కూడా ఇంత చక్కనైన వాతావరణంలో జీవించగలుగుతున్నాం అంటే అది మనకు భారత రాజ్యాంగం ఇచ్చినటువంటి ప్రాథమిక హక్కు.ఈ దినం ప్రతి భారతీయుడిలో బాధ్యత,కర్తవ్య భావనను మరింత బలపరుస్తుందన్నారు.పోలీస్ శాఖ అనేది కేవలం విధులు నిర్వర్తించే వ్యవస్థ మాత్రమే కాదు. ప్రజల





భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు సేవలందించే బాధ్యతాయుతమైన బలగం.జిల్లా పోలీస్ సిబ్బంది అందరూ క్రమశిక్షణ,నిబద్ధత, నిజాయితీతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువై,నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలి"అని అన్నారు.అనంతరం జిల్లాలో వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించి అతిఉత్కృష్ట, ఉత్కృష్ట,సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులు,సిబ్బందికి పతకాలను ఎస్పీ అలంకరించారు.అలాగే జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు,కార్యాలయంలోని వివిధ విభాగాల్లో ప్రతిభ ను కనబరిచిన అధికారులకు,పోలీస్ సిబ్బందికి కమాండేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.కార్యక్రమం అనంతరం అధికారులు,సిబ్బందికి స్వీట్స్ పంపిణీ చేసి మరోసారి 77వ,గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే శంకర్,గద్వాల్ డిఎస్పి వై మొగిలయ్య,ఏఆర్ డిఎస్పి టి నరేందర్రావు,కార్యాలయ ఓ బి సతీష్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రెడ్డి, గద్వాల్ సర్కిల్ ఆఫీసర్ టంగుటూరి శ్రీను,అలంపూర్ సర్కిల్ ఆఫీసర్ ప్రదీప్,జిల్లాలను వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు,కార్యాలయంలోని ఎస్సైలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే స్ఫూర్తితో అభివృద్ధికి కృషి చేద్దాం

### - ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత : డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, జనవరి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రిపబ్లిక్ డే స్ఫూర్తితో అభివృద్ధి, సంక్షేమం కోసం సమిష్టిగా పాటుపడాలని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి



ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు ఆచరించాలని, దేశ సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడేందుకు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎఫ్సీ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, వినోద్ కుమార్, ఎన్పీ వెంకటేశ్, మన్నె జీవన్ రెడ్డి, అన్వర్ పాషా, వసంత, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రాజు, గోపాల్ యాదవ్, రాములు యాదవ్, అజ్మత్ అలీ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 26 (ప్రజా జ్యోతి) 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ





పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్ ను పరిశీలించారు. ఎస్.పి.డాక్టర్ వినీత్ అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అడిషనల్ ఎస్పీ రియాజ్ హోల్ హక్ , డి.ఎస్.పి.లింగయ్య, ఆర్డీవో రామచందర్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు కాంత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

## గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిపిన కమాండెంట్ జయరాజు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 26: అలంపూర్ నియోజకవర్గ ఎర్రవల్లి మండల కేంద్రము లో 10వ బెటాలియన్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కమాండెంట్ ఎం.జయరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనిట్ అధికారి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నిబద్ధతతో సేవలందించిన అధికారులకు సేవా పథకాలను అందజేశారు. అనంతరం బెటాలియన్ సిబ్బంది అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కమాండెంట్ ఎం. జయరాజు మాట్లాడుతూ..గణతంత్ర దినోత్సవం దేశానికి అత్యంత ప్రాముఖ్యత కలిగిన పండుగ అని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛ,సమానత్వం న్యాయం వంటి మౌలిక సూత్రాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకునే రోజు అని అన్నారు.ప్రత్యేకంగా పోలీస్ డిపార్ట్మెంట్ పాత్రపై మాట్లాడుతూ,





రాజ్యాంగం ఇచ్చిన అధికారాలతో పాటు బాధ్యతలు మరింత ఎక్కువగా ఉంటాయని స్పష్టం చేశారు.ప్రజల ప్రాణాలు,ఆస్తులను కాపాడటం,శాంతిభద్రతలను పరిరక్షించడం,చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన ధర్మమని తెలిపారు.ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది ప్రజలకు అంకితభావంతో క్రమశిక్షణతో నిజాయితీతో విధులు నిర్వర్తించినప్పుడే గణతంత్ర దినోత్సవ స్ఫూర్తి నిజంగా నిలుస్తుందని అన్నారు.ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే పోలీస్ శాఖకు అసలైన గౌరవమని సేవా దృక్పథంతో పని చేస్తేనే సమాజంలో శాంతి, భద్రత నెలకొంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ పాణి, ఇన్స్పెక్టర్లు ఆర్ పి సింగ్, నరసింహ రాజు, శ్రీనివాసులు,రాజేశం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వేయి స్తంభాల దేవాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**హనుమకొండ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** చరిత్ర ప్రసిద్ధిగాంచిన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలోని కేంద్ర పురావస్తు శాఖ ప్రధాన కార్యాలయంలో సోమవారం జనవరి 26, 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పురావస్తు శాఖ జిల్లా అధికారి అజిత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు మహాత్మా గాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అజిత్ మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత సన్మార్గంలో నడుచుకొని క్రమశిక్షణతో జీవించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఏర్పడుతున్న అనేక సమస్యలను పారదోలేందుకు ప్రతి యువకుడు బాధ్యత తీసుకోవాలని, దైవభక్తితో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దైవభక్తి, దేశభక్తి వల్ల సమాజంలోని అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, కోఆర్డినేటర్ నిరంజన్, దేవాలయ శాఖ సిబ్బంది, కేంద్ర పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ విషయాన్ని కేంద్ర పురావస్తు శాఖ కన్జర్వేషన్ అసిస్టెంట్ చంద్ర తేజ తెలియజేశారు.

## శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హనుమకొండ, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి, దేశ సమగ్రతను గుర్తు చేసే మహత్తర దినమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ ఆత్మను గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, జారతి వెంకటేశ్వర్లు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, దేవాలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై వేడుకలను వీక్షించారు. వేడుకలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

## కలెక్టర్ నుండి ప్రత్యేక ప్రశంసా పత్రం పొందిన ఫోటోగ్రాఫర్



**హనుమకొండ, జనవరి 26 (ప్రజాజ్యోతి) :** గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నేషనల్ ఫ్లాగ్ ఆవిష్కరణ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ కార్యక్రమాలలో చేసిన ప్రతిభకు గుర్తుగా ఐ అండ్ పిర్ కలెక్టర్ ఫోటోగ్రాఫర్ వేణు కు ప్రత్యేకంగా ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ ద్వారా దేశభక్తి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజ సేవ వంటి అంశాలను అద్భుతంగా పత్రీకరించి, ప్రజలకు క్లీన్, సమగ్ర సమాచారం అందించే విధానానికి ప్రశంసపూర్వకంగా ఈ ప్రత్యేక పత్రాన్ని కలెక్టర్ ప్రసాదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి జనవరి 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామపురం గ్రామంలో సోమవారం ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో యువజన నాయకుడు మేకల సురేష్ పతాకావిష్కరణ గావించారు. కార్యక్రమంలో గ్రామం యువకులు, మహిళలు ప్రజలు తరుణ్ పాల్గొన్నారు.

## బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో
# గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఆత్మకూరు, జనవరి 26 (ప్రజాజ్యోతి) :** బీజేపీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. భరతమాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండా ఎగురవేసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మండల ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈరోజు భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు కావున భారత దేశ పాలన యొక్క పవిత్ర గ్రంధాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆత్మకూరు మండల కేంద్రంలో పూలమాలవేసి నివాళులర్పించి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు బల వంతుల రాజు బయ్య రాజు మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ కోశాధికారి జక్కుల మహేందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి గూడెప్పాడ్ వార్డ్ మెంబెర్లు కందకట్ల లలిత, బలభద్ర మౌనిక, బూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి, అల్లె మహేందర్, బలబద్ర దినేష్, కందకట్ల దిలీప్, పరికి దేవేంద్ర స్వామి, రేమిడి కార్తిక్ రెడ్డి, మాచర్ల తిరుపతి, తోట సునీల్, బొల్లం నవీన్, ఊకంటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

– వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

– ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి





**ఆత్మకూరు, జనవరి 26 (ప్రజాజ్యోతి) :** ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధార స్తంభం వంటిదని, దీనిని బలహీనపరచడం దేశాభివృద్ధికి ఏ మాత్రం మంచిది కాదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా ఏఐసీసీ మరియు పిసిసి ఆదేశాల మేరకు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను నిలిపివేసి, పేదల పక్షాన నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో పనులకు సంబంధించి వేతనాలు 100 శాతం కేంద్రం నుండి వచ్చేవని ఇప్పుడు కేంద్రం 60 శాతం భరిస్తే, మిగతా 40 శాతం భారం రాష్ట్ర ప్రభుత్వాలపై పడుతుందన్నారు. ప్రజలకు ఉపాధి హక్కు, పంచాయతీలకు పాలన హక్కులు తిరిగి కల్పించాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ,గ్రామ పంచాయతీలకు రాజ్యాంగ బద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కొత్త చట్టంతో సాంకేతిక సమస్యలు ఏర్పడతాయని, కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయి అన్నారు. విబీ జీ రామ్ జీ చట్టం ద్వారా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు తగ్గుతాయని, పట్టణాలకు వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు తగ్గిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జీలుగుల గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ ఘనబోయిన సృజన రాజు యాదవ్





**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఘన బోయిన సృజన రాజు యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, భారతదేశానికి 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందినప్పటికీ 1950 జనవరి 26న భారతదేశానికి గణతంత్ర దినోత్సవం ప్రజాతంత్ర పరిపాలన అమలకు వచ్చింది ఆనాటి నుంచి ఈరోజు వరకు జనవరి 26న భారతదేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారు. భారత రాజ్యాంగం అమలకు వచ్చి ఈరోజుకి 77 సంవత్సరాలు పూర్తి అవుతుంది. రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గుర్తుచేసే మహత్తర దినమని పేర్కొన్నారు. స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేస్తూ కుల మతాలకు అతీతంగా అందరూ ఈ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణబోయిన సృజన రాజు యాదవ్, ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రావుల సందీప్, గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటం నరేందర్, మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి,రావుల రమేష్, మాజీ ఉపసర్పంచులు తంగెళ్ల ప్రవీణ్ కుమార్, ముచ్చ బుచ్చిరెడ్డి, కారోబార్ హైమద్ పాషా , పల్లె రాజయ్య గౌడ్, కుక్కల ఎర్రయ్య, ఆరెపల్లి రాజయ్య, రావుల ప్రదీప్ గౌడ్, సీనియర్ కార్యకర్తలు యువ నాయకులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ద్యార్థులు లక్ష్యంతో చదవాలి

– మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్



**నెక్కొండ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తోపనపల్లి గ్రామంలోని ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆయన, అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే దేశభక్తిని అలవరుచుకోవాలని, కష్టపడి చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, గుండారపు రవీందర్ రావు, పాఠశాల సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి జనవరి 26 ప్రజా జ్యోతి :** రాయపర్తిమండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో సోమవారము రోజున 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ టి.రవిచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రుద్రమదేవిగా వర్షిత, తెలుగు తల్లిగా నవ్యశ్రీ, భగత్ సింగ్గా కార్తీక్ ఝాన్సీల క్ష్మీబాయిగా రిషిత ,రుద్రమదేవిగా సహస్ర, తెలుగు తల్లిగా నందిని, భరతమాతగా రితిక, అల్లూరి సీతారామరాజుగా దేవాన్ష్, తెలుగు తల్లిగా తేజశ్రీ, పోలీస్గా ఆఫీస్ పాషా, డాక్టర్గా నిష్మా తబుసం, అంబేద్కర్గా సాత్విక్ ,మహాత్మా గాంధీగా సాయి హర్షిత్ ,తెలుగు తల్లిగా రాజేశ్వరి, అంబేద్కర్గా అమిత్ పాషా, భరతమాతగా ఆద్య ,ఆర్మీగా వేదాంశ్, ఇందిరా గాంధీగా యష్నవర్ధన, రుద్రమదేవిగా రియాన్సిక, భరతమాతగా మనుశ్రీ ,తెలంగాణ తల్లిగా నీతిక, ఆర్మీగా శాన్విష్, పోలీస్గా అద్వైత్, ఆర్మీగా సహేరా, చాచా నెహ్రూగా జోహాన్, ఆర్మీగా ఎండి అబూతల, కార్తీక్, అంబేద్కర్గా నిశ్వంత్ వర్ధన్, రాహుల్రాజ్, పోలీసుగా శస్విక్, రుద్రమదేవిగా నిహాన్సిక, పోలీస్గా మదీహ, అల్లూరి సీతారామరాజుగా రిషి వర్ధన్, అంబేద్కర్గా అకుల్ సాయి, వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవిచందర్, ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు సబిత, భాగ్యలక్ష్మి, జ్యోతి ,శ్వేత, అన్నపూర్ణ ,స్వాతి ,స్రవంతి ,రవళి స్వర్ణలత ,స్పందన తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీలో ఉత్తమ సేవలకు బిల్ల రమణ రెడ్డికి ప్రశంస పత్రం



**దామెర, జనవరి 26 (ప్రజాజ్యోతి) :** రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలలో ఉత్తమ సేవలు అందించినందుకు బిల్ల రమణ రెడ్డికి ప్రశంస పత్రం అందజేశారు. రిపబ్లిక్ డే పురష్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ ఈ ప్రశంస పత్రం అందించారు. సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాల నిర్వహణ, పేదలకు సహాయ కార్యక్రమాలు, విపత్తు సమయాల్లో సహకారం అందిస్తూ రెడ్ క్రాస్ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బిల్ల రమణ రెడ్డి కీలక పాత్ర పోషించినందుకు ఈ గౌరవం లభించింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆయన సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి జనవరి 26 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాయపర్తి సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి జెండా ఆవిష్కరణ చేసి77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు గడుస్తుందని ఆనాటి మహానుభావులు డాక్టర్ బిర్ అంబేద్కర్ భారత ప్రజలకు భారత రాజ్యాంగాన్ని రాసి ఎంతో మేలు చేశారని దానివల్లనే భారత ప్రభుత్వం పాలన కొనసాగుతుందని వెల్లడించారు. రాజ్యాంగం లేకపోతే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు ఏ హక్కులు లేకపోలేదు .నన్ను సర్పంచ్ గా ఎన్నుకోవడానికి కారణం భారత రాజ్యాంగం అందువలన నేను సర్పంచిగా ఎన్నుకోబడ్డానుఅని గ్రామాన్ని అని రం గాలలో అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కార్యదర్శి వినోద్ కారోబార్ రామచంద్రయ్య,వార్డ్ నెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు విద్యావంతులు పాల్గొన్నారు.

## వైభవంగా గణతంత్ర వేడుకలు

– నెక్కొండలో మువ్వన్నెల రెపరెపలు

– తొలిసారి పతాకావిష్కరణ చేసిన సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**నెక్కొండ, జనవరి 26 (ప్రజా ప్రతినిధి) :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మేరు తొలిసారిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు గౌరవ వందనం స్వీకరించి, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పతాకావిష్కరణ అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలతోనే దేశం పురోభివృద్ధి పథంలో సాగుతోందన్నారు. నెక్కొండ గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వార్డు సభ్యులు మరియు ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి సదానందం, వార్డు సభ్యులు మెరుగు విజయ్, భూక్య రవి, కందిక ఉమా వెంకన్న, యాట శ్రావణి వినీత్, మౌటం మౌనిక కృష్ణంరాజు, మహమ్మద్ అమీర్, చల్లా విష్ణువర్ధన్ రెడ్డి, రావుల మధుకర్ రెడ్డి, దేవన బోయిన విజయేందర్ యాదవ్, రామారపు శిరీష రాము, కక్కేర్ల విజయ ఐలయ్య, ముద్ర బోయిన శ్రీకాంత్, చొప్పరి జ్యోతి శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది శ్రీలత, రాధిక, మల్టీపర్పస్ వర్కర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### టిడబ్ల్యూజేఎఫ్ ( హెచ్-2843) యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగర ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ,



1950 జనవరి 26 తేదీ రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారత్ గణతంత్ర దేశంగా మారింది. దీనిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగం తేదీ కావున ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర వేడుకలు జరుపుకోవాలని దేశంలో మహనీయులు మేధావులు నిర్ణయించారు. ఆనాటి నుండి మన భారత దేశంలో రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సార్వభౌమాధికారం ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది దేశభక్తి, రాజ్యాంగ విలువలు, ప్రజాసామ్యంకు ప్రాధాన్యత పై సందేశం ఇచ్చారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారత పౌరుడు గౌరవించాలని,ఇదే సమయంలో దేశ అభివృద్ధికి పాటుపడలని ఆయన పిలుపునిచ్చారు. దేశం లో నల్గొవా స్తంభంగా మీడియా ఉందని సమాజానికి మార్గదర్శిగా నిలవాలని, సత్యం, నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ చక్రవర్తి,నానబాల రామ కృష్ణ, ఖమ్మం జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్,టీ.బీ.జె.ఎ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా,వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్,టీ.బీ.జె.ఎ జిల్లా కోశాధికారి శ్రీధర్, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్,నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, నగర ఉపాధ్యక్షులు షేక్ సొందుమియా,కార్యదర్శి నాయిని స్వాతి,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్, దునక శ్రీను,ప్రసాద రావు, సహాయ కార్యదర్శి కరాటే వేణు, మొగలి నాగేశ్వరరావు, తానంగి బిక్షం,ఈ.సి రాంబాబు,పాగాయోనా మరియు ఫెడరేషన్ నాయకులు సుదగాని కరుణాకర్,కుమార్,కప్పల మధు, కళ్లేపల్లి లింగయ్య, నలమాస్ మహేష్, కె.నాగకృష్ణ,వి.నరేష్, పి.సంతోష్ కుమార్,టి.రామక్రిష్ణ,కె.నాగరాజు, సి.హెచ్.పూర్ణచందర్,అల్లావుద్దీన్, మధు.బంక,ఎల్.రామ్మూర్తి, జ్యోతి తదితరులు పాల్గొని వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు. గణతంత్ర దినోత్సవాన్ని ఐక్యత, దేశభక్తి భావంతో జరుపుకోవాలని పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.

# రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగాలి

**బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి**

**బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన అవసరం ఉంది**

**ఉత్తమ అధికారులకు, ఉత్తమ సింగరేణీయులకు సన్మానం...**

**సింగరేణి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**వేడుకల్లో పాల్గొన్న సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్**

కొత్తగూడెం, జనవరి 26: కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్&పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ పతాక ఆవిష్కరణ చేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (పి&పి) కే.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు.

ఈ సందర్భంగా సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగులకు, కార్మికులకు, అధికారులకు, సూపర్వైజర్ సిబ్బందికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక ప్రజలకు, పాత్రికేయులకు రిపబ్లిక్ డే సందర్భంగా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎంతోమంది దేశ భక్తుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సంపాదించుకున్నాం. స్వాతంత్రం తరువాత మన దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం అని దీని ప్రకారం భారతీయులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించబడ్డాయి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్యాలతో దేశంలో జీవించే అవకాశం దక్కింది. అనేక కులాలు, మతాలు, భాషలు ఉన్న మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంతో ముందుకు నడవడానికి మన రాజ్యాంగమే ప్రధాన కారణము, మార్గదర్శి కూడా అని, రాజ్యాంగం చూపిన బాటలో మన దేశం ఇప్పటివరకు సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ ప్రగతి పథంలో ముందుకు పోతోంది. మనతో పాటు స్వాతంత్రం సాధించిన అనేక దేశాల్లో తిరుగుబాట్లు, సైనిక పాలనలు నడుస్తుండగా మన దేశం మాత్రం పూర్తి ప్రజా స్వామ్యంతో ముందుకు పోతోంది. ఇది మన యొక్క రాజ్యాంగం గొప్పతనం అని చెప్పక తప్పదు. రాజ్యాంగాన్ని అమలు జరుపుకున్న ఈ దినం ఎంతో సుదినం ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం, దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి త్యాగాలు చేసిన మహనీయులకు మన అందరి తరపున జేజేలు పలుకుదాం అని తెలిపారు.

రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మన దేశ ప్రగతికి తమ వంతుగా కృషి చేయాలని కోరుతున్నాను. దేశంలో అనేక ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి వీటిలో కొన్ని సంస్థలు మాత్రమే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఇప్పటికీ కొనసాగుతూ ముందుకు పోతున్నాయి. వీటిలో మన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా ఒకటి. 1990 దశకంలో తీవ్ర నష్టాలతో రెండు సార్లు బి.ఐ.ఎఫ్.ఆర్ వరకు నివేదించబడినప్పటికీ కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాలు సమిష్టిగా పని చేసి దీనిని రక్షించుకున్నారు. ఇప్పటి వరకు మనం దేశంలోనే ఒక అగ్రగామి సంస్థగా వెలుగుతూ వచ్చాము. అయితే నేడు మనం ప్రభుత్వ సంస్థల తోపాటు ప్రైవేటు సంస్థలతో కూడా బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారిన ప్రభుత్వ విధానాల ప్రకారం మనం కూడా పోటీ మార్కెట్లో నిలబడటం కోసం అత్యుత్తమ పనితీరు, నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇప్పటి వరకు బొగ్గు రంగంలో ప్రభుత్వ సంస్థలదే ఆధిపత్యంగా ఉన్నది కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండపోవటం లేదు. దేశంలో ఉన్న విద్యుత్ సంస్థల వారు తమకు నచ్చిన చోట నాణ్యమైన బొగ్గును కొనుగోలు చేసే వెసులుబాబు ఇప్పుడు కల్పించబడింది. గతంలో మాదిరిగా మన దగ్గర కొనాలి అనే నిబంధన కానీ, అనుబంధం గానీ ఇకపై కొనసాగుతుందన్న భరోసా లేదు.

మనం నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడుతాం. కాని మన సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి ఖర్చు ఇతరులతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది దీనిని తగ్గించుకోవడం కోసం మనం ప్రయత్నిస్తున్నప్పటికీ అది పూర్తిగా సఫలం కావడం లేదు. బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన పరిస్థితులు మన ముంగిట్లోకి వచ్చాయి. ఉత్పత్తి ఖర్చు తగ్గిస్తేనే మనం తక్కువ ధరకు బొగ్గు అమ్మగలుగుతాం. అప్పుడు మాత్రమే వినియోగదారుడు మన దగ్గర బొగ్గు కొంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కడూ గుర్తించాలి. బొగ్గు ధర ఒక్కటి కాదు నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలి. నాణ్యత తక్కువ ఉన్న బొగ్గును మన వినియోదారులు తీసుకోవడం లేదు. ఎటువంటి మొహమాటం లేకుండా నాణ్యత లేని బొగ్గు మాకు వద్దు అని చెప్తున్నాడు ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం. బొగ్గు అమ్ముకుంటేనే మనం మన కంపెనీని నడపగలం, మన ఉద్యోగులకు జీతాలు చెల్లించగలం. మరి మన బొగ్గును మార్కెట్ లో అమ్ముకోవాలి అంటే మన బొగ్గు ధర తగ్గాలి, నాణ్యత ప్రమాణాలు పెంచాలి. ఇవి రెండే ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రతి అధికారి, ఉద్యోగి కార్మికుడు, సూపర్వైజర్ ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే మన కంపెనీకి భవిష్యత్తు ఉంటుంది. ఆ దిశగా ప్రతీ ఒక్కడూ పని చేయాలని, వినియోగదారుల విశ్వాసం పొంది ముందుకు పోవాలని కోడుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగించారు.

**- ఉత్తమ అధికారులకు, ఉత్తమ సింగరేణీయులకు సన్మానం...**

77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సంధర్భముగా ఎం.విజయ భాస్కర్ రెడ్డి, జనరల్ మేనేజర్, బెల్లంపల్లి ఏరియా ను ఉత్తమ సింగరేణియన్ గా మరియు ఉత్తమ అధికారులుగా జి ఎం.షాలెమ్ రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా, ఎన్.వి.ఆర్. ప్రహ్లద్, ప్రాజెక్ట్ మేనేజర్, జేవిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, ఏ.గంగాధర శివ ప్రసాద్, అడిషనల్ మేనేజర్, జేకేఓసి, ఇల్లందు ఏరియా, జే.వీరభద్రుడు, డిజిఎం(ఈ&ఎం), పికేఓసి, మణుగూరు ఏరియా, డి.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్, ఆర్జి-1 ఏరియా, మనోజ్ కుమార్, అడిషనల్ మేనేజర్, ఓసిపి-III, ఆర్జి-II ఏరియా, ఏ.ఉదయ భాస్కర్,



డిజిఎం(ఈ&ఎం) జిడికే-ఓసి I , ఆర్జి-III ఏరియా, పి.వేణు,డిప్యూటీ మేనేజర్,(ఎఫ్ఎంఎంసి) , ఏఎల్పి ఏరియా, ఆర్.శ్రీనాధ్, అడిషనల్ మేనేజర్, కేటికే-8 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.కోటయ్య, ఎస్ఈ(ఈ&ఎం), గోలేటి సిహెచ్పి, బెల్లంపల్లి ఏరియా, ఎం.వెంకటేష్, డిప్యూటీ మేనేజర్, కాశీపేట్-1 ఇంక్లయిన్, మందమర్రి ఏరియా, ఐ.శ్రీనివాస్, కాలరీ మేనేజర్, ఎస్ఆర్పి ఓసిపి ఇంక్లయిన్, శ్రీరాంపూర్ ఏరియా, ఎం.మదన్ మోహన్, జిఎం(ఈ&ఎం) పిసిఎస్, ఎస్టిపిపి, శ్రీ టి.ఆనంద్ సుధాకర్, మెడికల్ సూపరింటెండెంట్, మెయిన్ ఆసుపత్రి, కార్పొరేట్, మరియు ఎన్సిడబల్యూఏ ఉద్యోగులలో ఉత్తమ సింగరేణియన్ లయిన కే.కమల్ కుమార్, సపోర్ట్ మ్యాన్, కేటికే-1 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.సాంబయ్య, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే- ఓసి-1, ఆర్జి-III ఏరియా, శ్రీ బి.ఓదెలు, ఎస్డిఎల్/ ఎల్హెచ్డి ఆపరేటర్, అడ్రియాల ప్రాజెక్ట్, పి.మల్లా రెడ్డి, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే. ఓసిపి-III,ఆర్జి-II ఏరియా, సిహెచ్.రాఘవ రెడ్డి, ఫిట్టర్(ఓసిపి) జిడికే-సిఎం(2, 2ఏ & 5), ఆర్జి-I ఏరియా, జి.రమేష్, హెడ్ఓవర్ మ్యాన్, ఖైరిగూడ- ఓసిపి, బెల్లంపల్లి ఏరియా, బి.సత్యనారాయణ, హెడ్ఓవర్ మ్యాన్,కేకేఓసిపి, మందమర్రి ఏరియా, కే.సమ్మి రెడ్డి, ఎస్డిఎల్ ఆపరేటర్, ఆర్కేఎన్టి, శ్రీరాంపుర్ ఏరియా, కే.బాబూలాల్, ఈపి ఆపరేటర్, పికేఓసి, మణుగూరు ఏరియా, జి.బసవ సింగ్, జనరల్ ఆసిస్టెంట్, కోయగూడెం ఓసిపి, ఇల్లందు ఏరియా, బి.సురేష్ బాబు, ఎలెక్ట్రీషియన్(ఓసిపి) వికేసిఎం, కొత్తగూడెం ఏరియా, కే.వెంకటేశ్వర్లు, ఈ.పి.ఆపరేటర్, జేసిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, కే.శశిధర్, సీనియర్ ఆసిస్టెంట్, ఎస్టిపిపి, ఎం.సత్యనారాయణ, ఫోర్మెన్, నైని లను సన్మానించారు.

డాక్టర్ ఆర్.కృష్ణ మూర్తి, డివై.సిఎంఓ(స్పెషలిస్ట్), మెయిన్ ఆస్పత్రి, కొత్తగూడెం వారికి డాక్టర్ బి.ఎన్.కేశవ రావు మెమోరియల్ అవార్డును అందించారు. సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 5.0 లో ఉత్తమ ఏరియా గా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా కు, స్వచ్చతా హి సేవ-2025 కార్యక్రమంలో ఉత్తమ ఏరియాగా ఎంపిక అయిన మణుగూరు ఏరియా, ఉత్తమ మొదటి ఏరియాగా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా లకు ట్రోఫీలను అందించారు. అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్, విశిష్ఠ అతిధులుగా డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్ ( పి&ఎం) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ&ఎం) ఎం.తిరుమల రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్&పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

## తాము చదువుకున్న స్కూల్‌కు ఉడత భక్తిగా సాయం




**ధర్పల్లి :జనవరి /26 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నరు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుకున్న పూర్వ విద్యార్థులు పుట్టిన ఊరుకు సాయం చేద్దామని ముందుకు వచ్చిన హైదరాబాదులో ఉంటున్న ఆర్ రంజనాదేవి వారి తల్లి ఆర్ గంగాదేవి జ్ఞాపకార్థం బోరు బావి, మోటారు, పైప్ లైన్ కొరకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇదే స్కూల్లో చదువుకున్న విష్ణు గౌడ్ జె ఎ శీ ఎన్పీడీసీఎల్ నిజామాబాద్ లో ఉంటున్న తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కొరకు పదివేల రూపాయలు స్కూల్ ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది. 1983 -1984 ఎస్ ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు 20 సీలింగ్ ఫ్యాన్లు కొని అతికం శ్రీనివాస్ చేతుల మీదుగా ఇచ్చారు. అలాగే ఎస్ ఎస్ సి లో ఉత్తమ విద్యర్థులకు మొదటి బహుమతి మాలవత్ నరేష్ కు 1500 రూపాయలు రెండో బహుమతి ఎల్ కళ్యాణ్ కు వెయ్యి రూపాయలు వారికి అందించడం జరిగింది ఇదే స్కూల్లో చదువుకున్న విద్యార్థి అత్తికం శ్రీనివాస్ గత 18 సంవత్సరాల నుండి బహుమతులు ఇవ్వడం జరుగుతుంది

## రాజ్యాంగ విలువలను
## గుర్తు చేస్తూ 77వ గణతంత్ర దినోత్సవం




**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 26** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం మన దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించిన సుదినం ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భీంగల్ మండలంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అంగన్వాడి సిడిపిఓ స్వర్ణలత మాట్లాడుతూ సందర్భంగా నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. భారత రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను బలపరిచిందని వక్తలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి హక్కులు, బాధ్యతలు కల్పించబడ్డాయని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసిన గొప్ప వ్యక్తిగా అంబేద్కర్ చరిత్రలో నిలిచారని అన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు రాజ్యాంగం రక్షణగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశభక్తి గీతాలు, ఉపన్యాసాలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉషారాణి మంజుల సవిత అరుణకుమారి శారద గంగ హంస నాగలక్ష్మి సరస్వతి విజయ రాణి కోఆర్డినేటర్ ప్రశాంత్ ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్
## ఆశయాలను స్మరించుకున్న 77వ గణతంత్ర దినోత్సవం



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 26** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం మన దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించిన సుదినం ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు భీంగల్ మండలంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ భీమ్గల్ ఎస్సై తిరుపతి మాట్లాడుతూ సందర్భంగా నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. భారత రాజ్యాంగం దేశానికి దిశానిర్దేశం చేసే మహత్తర గ్రంథమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను బలపరిచిందని వక్తలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి హక్కులు, బాధ్యతలు కల్పించబడ్డాయని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసిన గొప్ప వ్యక్తిగా అంబేద్కర్ చరిత్రలో నిలిచారని అన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాలకు రాజ్యాంగం రక్షణగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశభక్తి గీతాలు, ఉపన్యాసాలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ తదితరులు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## ఉప్లూర్ గ్రామంలో
## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కమ్మర్ పల్లి జనవరి 26,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ భారత రాజ్యాంగ నిర్మాత అంబెద్కర్ ,మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి చిత్రపటలకు పూలమాలలు వేసి, జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గేయాన్ని అలపించి, విద్యార్థులతో భారత రాజ్యాంగ పీఠిక ను చదువుతూ దాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శైలేందర్ గారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి గణతంత్ర దినోత్సవం అంటే మనకు భారత రాజ్యాంగం అమలు చేసిన రోజు అని భారత రాజ్యాంగం అంటే భారత పౌరలందరికి సాంఘిక,అర్థిక, రాజకీయ,సమానత్వం. భారత రాజ్యాంగం అంటే వ్యక్తి గౌరవాన్ని, జాతీయ ఐక్యతను సమగ్రతను కాపాడే గోప్ప గ్రంథం. భారత ప్రజాస్వామ్య శక్తికి మూలస్తంభమైన రాజ్యాంగం, ప్రపంచంలోని విశాలమైన మరియు సమగ్రత కలిగిన రాజ్యాంగాల్లో ఒకటిగా గుర్తించబడింది. భారత రాజ్యాంగం మన స్వేచ్ఛలకు రక్ష కవచం, మన బాధ్యతలకు దిక్సూచి, దేశ నిర్మాణానికి మార్గదర్శి. ప్రతి భారత పౌరుడికి ప్రజాస్వామ్య విలువలను మరొకసారి గుర్తుచేసే చైతన్య పర్వదినం. మన హక్కులను కాపాడుకునే ముందు, మన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం మనందరి కర్తవ్యమని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి ముత్యము, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి బస వేణుగోపాల్ యాదవ్,డీసీసీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు



# భారత రాజ్యాంగం గొప్పది

### - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి




**నిజామాబాద్ రూరల్: జనవరి, 26 (ప్రజా జ్యోతి)** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అత్యంత గొప్పదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని కంటేశ్వర్ బైపాస్ వద్ద ఉన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని ఎలా పరిపాలించుకోవాలన్న దృఢమైన ఆలోచనతో భారతదేశానికి రాజ్యాంగం రచించబడిందని తెలిపారు. ఆ రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్‌గా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.దేశ ప్రజలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన అభివృద్ధి కల్పించాలన్న లక్ష్యంతో విశాలమైన రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఈ రోజు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రక రోజని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వంటి మహానుభావులు ఎన్నోసార్లు జైళ్లకు వెళ్లి దేశాన్ని కాపాడుకున్నారని పేర్కొన్నారు.నేటి భారత్ ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ ముందుకు సాగుతోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలో అమలవుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ప్రజలకు, జిల్లా ప్రజలకు, దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, బాగారెడ్డి, అమృతపూర్ గంగాధర్, పోలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, ఉమ్మాజీ నరేష్, చంద్రశేఖర్ రెడ్డి, జనార్దన్, తరుణ్, శేఖర్ రెడ్డి, అశోక్, అనిల్ రెడ్డి, ఆకాష్ రెడ్డి, హన్మాండ్లు, రమేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నవీన్, రఘు, వినోద్ కుమార్, సంజీవ్ రెడ్డి, మహేందర్, మధు గౌడ్, వేణు గౌడ్, మల్లారం రమేష్, శిరీష, ప్రవళికతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లం గురుకుల పాఠశాలలో అనుమానాస్పదంగా విద్యార్థిని మృతి

### – ప్రిన్సిపాల్ నిర్లక్ష్యమే కారణమా? తల్లిదండ్రుల ఆగ్రహం



**బాన్సువాడ ఆర్‌సి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం బోర్లం గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరించడమే ఈ దుర్ఘటనకు కారణమని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.విద్యార్థినినీ ప్రిన్సిపల్ ఇంటికి స్కూల్ నుండి కుర్చీ లు ఆటోలో తీసుకువెళ్లి ఫంక్షన్ అయిన తర్వాత తిరిగి స్కూల్ కి ఆటోలో తీసుకువచ్చి దింపుతుండగా ఆటోలో నుండి కింద జారిపడడముతో అస్వస్థతకు గురై బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. అయితే అక్కడ చికిత్స పొందుతున్న సమయంలోనే ఆమె మృతి చెందింది. అనంతరం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హుటాహుటిన మృతదేహాన్ని స్వగ్రామమైన కోడిచెర్లకు తరలించేందుకు యత్నించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రిన్సిపాల్ విద్యార్థినులతో ఇంటి పనులు చేయించుకోవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని మృతురాలి బంధువులు ప్రశ్నిస్తున్నారు. ఘటనను గుట్టుచప్పుడు కాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలనే ఆశతో గంపెడాశలకూ హాస్టళ్లకూ పంపిస్తే, ఇలాంటి ఘటనల్లో కొందరి జీవితాలు అర్ధాంతరంగా ముగిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ, తూతూ మంత్రంగా విచారణలు చేసి వదిలేస్తున్నారని ఆరోపించారు.విద్యార్థిని మృతికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తరఫున తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజాలు వెలికి తీయాలని వారు కోరుతున్నారు దీని పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిరికొండ అడవులను కాపాడాలి

### – రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ నర్సింగరావు



**నిజామాబాద్ రూరల్: జనవరి, 26( ప్రజా జ్యోతి)** సిరికొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె. నర్సింగ్ రావు తొలిసారిగా మీడియాతో మాట్లాడుతూ మండల ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు, హరిత వందనాలు తెలిపారు.సిరికొండ ప్రాంతం చిరు సంపదలతో సమృద్ధిగా ఉందని, ఆ సంపదలన్నీ అడవిలోనే నిక్షిప్తమై ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న తరం అడవులను వినియోగించుకోవడం సరే కానీ, వాటిని పాడు చేయకుండా భవిష్యత్ తరాలకు అందేలా కాపాడటం మన బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ రోజు ఒకటవ తరగతి చదువుతున్న పిల్లలకు ఎలా నాణ్యమైన ఆక్సిజన్ అందుతుందో, వారు పెద్దవారైన తరువాత కూడా అదే స్థాయిలో శుద్ధమైన ఆక్సిజన్ అందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అడవులను సంరక్షించడమే ఏకైక మార్గమని తెలిపారు. అడవుల్లోని చెట్లతో పాటు వన్యప్రాణులను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం అడవులను రక్షించడం ప్రతి పౌరుని మౌలిక విధి అని గుర్తు చేశారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అందరూ కలిసికట్టుగా అడవులను కాపాడుదామని ఆయన పిలుపునిచ్చారు.

## భారతదేశ 77 వ గణతంత్ర
## దినోత్సవంలో జెండా ఎగరవేసిన పోచారం

**బాన్సువాడ ఆర్ సి జనవరి 26 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో తన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , బాన్సువాడ డి ఎస్ పి విఠల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...బాన్సువాడ నియోజకవర్గ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మన దేశంలో కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకునే పండుగ ఈ గణతంత్ర దినోత్సవం ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం, వారి సుదీర్ఘ పోరాటం ద్వారా వచ్చిన స్వాతంత్ర్య ఫలాలను పరిపాలనలో అమలు చేయాల్సిన బాధ్యతలు, విధులను తెలిపే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ఈ రోజని తెలిపారు స్వతంత్ర భారతదేశ ప్రయాణానికి దిక్సూచి అయిన రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలోని కమిటీ 2 సంవత్సరాల 11 నెలల 8 రోజులు శ్రమించి రూపొందించింది రాజ్యాంగం చాలా పవిత్రమైనదని అన్నారు.దిశానిర్దేశం చేయడానికి రచించిన రాజ్యాంగం అత్యంత విలువైనది. ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగం మూలం. మనదేశం భిన్నత్వంలో ఏకత్వం కలది. గొప్ప దేశం అని కొనియాడారు వివిద వర్గాల వారు వారి విశ్వాసాలకు అనుగుణంగా భగవద్గీత, ఖురాన్, బైబిల్ ను గౌరవిస్తారు. కాని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు గౌరవించేది దేశ రాజ్యాంగాన్ని. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి అందరూ కృషి చేయాలన్నారు.




## డోంగ్లిలో ఘనంగా
## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 26** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డోంగ్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానన్ దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజానన్ దేశాయ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మద్నూర్ ఏఎంసి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ దీన్ దయాల్, గంగాధర్ పటేల్, కార్యకర్తలు, యువకులు పాల్గొని దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కమ్మర్‌పల్లి రైతు వేదికలో
## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కమ్మర్‌పల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏవో రమ్యశ్రీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ కావ్య శ్రీ, పద్మ, రమేష్, విద్యార్థులు రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి పంచాయతీకి వైకుంఠ రథం అందజేత

– తండ్రి జ్ఞాపకార్థంగా వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి సేవా భావం



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 26** వెల్దుర్తి గ్రామ పంచాయతీకి వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి తన తండ్రి వెంకటరెడ్డి గారి జ్ఞాపకార్థంగా సోమవారం వైకుంఠ రథాన్ని అందజేసి తన సేవా భావాన్ని చాటుకున్నారు. గ్రామంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అంతిమ సంస్కారాల సమయంలో ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు ఈ రథం ఎంతో ఉపయోగపడనుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే సంకల్పంతోనే ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే విధంగా ఈ వైకుంఠ రథాన్ని పంచాయతీకి అప్పగించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కోదండ కృష్ణ గౌడ్, సర్పంచ్ ఆదర్శ్, స్థానిక వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

# మహనీయుల ప్రాణత్యాగాలు అమోఘం

– డిప్యూటీ మాజీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి – ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**మెదక్ ( ప్రజాజ్యోతి ) జనవరి 26 :** జాతీయ జెండాను మాజీ డిప్యూటీ స్పీకర్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు యం . పద్మ దేవేందర్ రెడ్డి.ఆవిష్కరించారు. మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్,మెదక్ పట్టణ నాయకులతో కలిసి గాంధీ, బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్బంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను,ప్రాణత్యాగాలను కొనియాడారు.హొ స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల పోరాటం కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు బట్టి.జగపతి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్, లింగారెడ్డి జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, వంజరి. జయరాజ్ భీమరి.కిషోర్, సోహెల్, చంద్రకళ, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఈ తక్షిల విద్యాలయంలో

# ఘనంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు








**నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని జుజల్ పూర్ శివారులోని ఈ తక్షిల విద్యాలయంలో గణతంత్ర దినోత్సవశీ సందర్భంగ ఈ తక్షిల విద్యాలయం జాతీయ జెండాను విద్యాలయం వ్యవస్థాపకులు శాంతప్ప పంతులు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగ ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు ఈ తక్షిల విద్యాలయం కరస్పాండెంట్ ఘనంగా సత్కరించి విద్యార్థులకు అభినందించారు. విద్యార్థులు చదువుతోనే భవిషత్తు ఆధారపడి ఉంటుందన్నారు. కష్టపడి చదివితే ఉజ్వల భవిషత్తు, ఉన్నత ఫలితాలు సాధిస్థరన్నారు, విద్యార్థులకు ప్రతిభావంతులను చెయ్యడం, ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ లు, కళాత్మక నృత్యాలు చూసి ప్రేక్షకులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎంఐఎం పార్టీ కార్యాలయంలో

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ ఎంఐఎం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నంతరం జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజెద్, చంద్ పాషా, మహ్మద్ మజార్, సజీద్, ముజీబ్ ఖాన్,అబ్దుల్లా ఉస్మాన్, షేక్ ఫయాజ్, మోయిన్, నెహాల్, మొహ్సిన్, మొయిన్ మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# మీ భవిష్యత్తే మా ఆశ

– సీటు మీది.. ఫీజు నాది

– బీసీ గురుకులంలో విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ

– మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు







**సిద్దిపేట రూరల్, జనవరి 26 , (ప్రజాజ్యోతి) :** విద్యార్థులందరూ బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని, బాసర ట్రిపుల్ ఐటీలో సీటు పొందిన విద్యార్థులకు నేను స్వయంగా ఐప్యాడ్ కొనిస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విద్యార్థులకు హామీ ఇచ్చారు.సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించిన విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ,విద్యార్థులకు బ్లాంకెట్లు అందజేసి వారితో మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ విద్యార్థుల భవిష్యత్తు కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రాష్ట్రంలో కేవలం 16 బీసీ గురుకులాలు మాత్రమే ఉండేవని, ఆయన సీఎం అయిన తర్వాత వాటిని 350కి పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.బాలికల విద్యకు పెద్దపీట వేస్తూ 50 శాతం బీసీ గురుకులాలను ప్రత్యేకంగా బాలికల కోసం ప్రారంభించారన్నారు. అన్ని బీసీ గురుకులాలను ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా 35 బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను కేసీఆర్ ప్రారంభించారని గుర్తుచేశారు. జహీరాబాద్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివిన 11 మంది విద్యార్థులు మెడిసిన్ సీట్లు సాధించారని పేర్కొంటూ, బీసీ విద్యార్థులు కూడా అదే స్థాయిలో రాణించాలని ప్రోత్సహించారు.బైపీసీ విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధిస్తే వారి ఫీజు ఖర్చులను తానే భరిస్తానని ప్రకటించారు.సీటు మీది... ఫీజు నాది అంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. వచ్చే ఏడాదిలో సిద్దిపేట మెడికల్ కాలేజీలో మెడికల్ సీట్ల సంఖ్యను 280కి పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**-పలు కుటుంబాలకు పరామర్శ**

సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామం లో పలు కుటుంబాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు.మాజీ సర్పంచ్ ఆంజనేయులు సోదరుడు రమేష్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు గొడుగు అంజయ్య కు కాలుకు దెబ్బతగలగా ఆయనను, సీనియర్ జర్నలిస్ట్ పరమేశ్వర్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, పార్టీ కార్యకర్త చంద్రమౌళి, కృష్ణ కుటుంబాలను పరామర్శించారు.

# సంక్షేమమే లక్ష్యం

– ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు









**సిద్దిపేట, జనవరి 26 , (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ప్రజాపాలన, పారదర్శకత, సామాజిక న్యాయ లక్ష్యాలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. 77 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులు, కలెక్టరేట్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది నుద్దేశించి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందేలా చూడాలన్నారు.1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారత్ సార్వభౌమ, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు . గణతంత్ర దినోత్సవం మన హక్కులతో పాటు కర్తవ్యాలను గుర్తు చేసే రోజని, దేశ అభివృద్ధి, ఐక్యత, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి పౌరుడు భాగస్వామి కావాలన్నారు. జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు సొంతింటి కల సాకారం అవుతోందని తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా ద్వారా రైతులకు భరోసా కల్పిస్తున్నామని, వరి ధాన్యం, పత్తి కొనుగోళ్ల ద్వారా కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షల పని దినాలు కల్పించి వేతనాలు చెల్లించామని , పరిశ్రమల ఏర్పాటుతో వేల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయన్నారు . విద్య, వైద్య, తాగునీరు, రహదారులు, పార్కులు, మున్సిపల్ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. చేయూత పింఛన్లు, మహిళా శక్తి రుణాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు జిల్లాలో సమర్థవంతంగా అమలవుతున్నాయన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నిలపడానికి అందరి సహకారం కోరుకుంటునున్నారు.ఈ సందర్బంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్ తో కలిసి స్వాతంత్ర సమరయోధులు వెంకటాచారి, పద్మలను సన్మానించి, వివిధ శాఖలు తయారుచేసిన శకటాల ప్రదర్శన , నూతనంగా కనిపెట్టిన పనిముట్లను తిలకించారు.ఉత్తమ సేవలందించిన 181 మంది ప్రభుత్వ ఉద్యోగులకు, శకటాలకు ప్రశంశ పత్రాలను అందజేశారు.

### విజేత హై స్కూల్ ఆధ్వర్యంలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**నారాయణఖేడ్ జనవరి 26 (ప్రజా జ్యోతి)** ఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని సోమవారం రహేమాన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు, సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి ప్రతిభ చూపిన విద్యార్థిని రుబీన సర్వర్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆమెకు రూ.10,000 నగదు బహుమతిని అందజేసి శాలువతో సన్మానించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని, ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్‌లు, కళాత్మక నృత్యాలు చూసి ప్రేక్షకులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ మండల శాఖ





**జహీరాబాద్, జనవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు టీఎన్జీవో భవన్ జహిరాబాద్ నందు జరుపుకోవడం జరిగినది. ముఖ్యఅతిథిగా టిఎన్ జిఓఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, శ్ బ్రేవరేజస్ కార్పోరేషన్ మాజి చైర్మన్, దేవి ప్రసాద్ రావడం జరిగింది.వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 43%, 30% ఫిట్మేంట్ ఇవ్వడం, 1.7.23 పిఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి 5% ఐఆర్ ఇవ్వడం జరిగింది. వచ్చిన ప్రభుత్వం రెండు న్నర సంవత్సరాలు గడుస్తున్న ఉద్యోగులకు ఎలక్షన్స్ సమయంలో ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా కాలయాపన చేయటం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వేంటనే ఉద్యోగులకు ఆర్థిక పరమైన లాభాలు సరియైన సమయంలో ఇవ్వకుండా సూమారు 42మంది విశ్రాంత ఉద్యోగులు చనిపోయారు. కావున వారి మనోభావాలను చంపకుండా, వేంటనే ఉద్యోగులకు,పెన్షనర్లకు రావలసిన డిఏ బకాయలు, పిఆర్సి, హెల్త్ కార్డులు, తక్షణమే ఇవ్వవలసిందిగా డిమాండ్ చేయడం జరిగినది. ఎస్సీ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం మాట్లాడుతు ఉధ్యోగు లకు రావసిన బకాయలు వేంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గడ్డం జనార్ధన్ ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్ రావు మండల కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్ బసవరాజు మరియు బి. చంద్రశేఖర్ మహబూబ్ గౌరీ, రాందాస్, బాగా రెడ్డి, గోడ్కే చంద్రశేఖర్, మల్లేశం, నరసింహారెడ్డి, సోమ శేఖర్, యాకూబలి, అజీముద్దీన్, అబ్దుల్ వాయిద్ ఎం, రాఛయ్య, మరియు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

### తహసిల్దార్

# కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 26** వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహసిల్దార్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలకు శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ, దేశ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం దేశభక్తి, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### లింగ బలిజల

# బలోపేతానికి కృషి చేయాలి





**సిద్దిపేట,జనవరి 26(ప్రజాజ్యోతి):**–లింగబలిజల బలోపేతం కోసం సమాజం సభ్యులు కృషి చేయాలని పట్టణ గౌరవ అధ్యక్షుడు సరుకుల శివప్ప అన్నారు.సోమవారం నాడు సిద్దిపేట పట్టణ వీరశైవ లింగ బలిజ సమాజంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణ గౌరవ అధ్యక్షులు సరుకుల శివప్ప జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం లింగ బలిజ సమాజం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో సమాజం బలోపేతం కోసం కృషి చేయాలని, ఒకవైపు సమాజం బలోపతం కోసం పని చేస్తూనే సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు ఉప్పెన గౌరీశంకర్, ఉపాధ్యక్షులు పత్తి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఉప్పెన శశిధర్, సంయుక్త కార్యదర్శి లుక్క శ్రీనివాస్, కోశాధికారి ఉప్పెన రాజశేఖర్, ముఖ్య సలహాదారులు అనుముల మల్లేశం సమాజ సభ్యులు పాల్గొన్నారు

## బచ్పన్ ప్లే స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యాసంస్థలు సేవా సంస్థలు గా కొనసాగాలి
- బచ్పన్ ప్లే స్కూల్ నిర్వాహకుడు రాఘవ రెడ్డి





**తాండూరు జనవరి 26 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణం లోని బచ్పన్ ప్లే స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో బచ్పన్ ప్లే స్కూల్ నిర్వాహకుడు రాఘవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్ననాటి నుండే దేశభక్తి, చదువు, సాంస్కృతిక కార్యక్రమాలు అలవర్చుకోవడంతో విద్యార్థులు ఉత్తేజంగా ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. అదేవిదంగా విద్యార్థుల్లోని మానసిక స్థితిని సైతం గుర్తించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 26(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించబడ్డాయి. ఈ సందర్భంగా వికా రాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ పట్టణంలోని ఎన్నెపల్లి ప్రాంతంలో ఉన్న జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాం గాన్ని భారతదేశానికి ప్రసాదించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ని స్మరించారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణే పరమావధిగా ప్రతి పౌరుడు నడుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లార్డ్స్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు






**బాలాపూర్ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** బడంగ్ పేట్ లోని లార్డ్స్ స్కూల్ లో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజాస్వామ్య విలువలను నృత్య ప్రదర్శన ద్వారా ప్రేక్షకులను అమితంగా అలరించారు. అనంతరం లార్డ్స్ స్కూల్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖతపూర్వకంగా గల దేశం భారత దేశమన్నారు. దాని సమగ్రతను ప్రతి ఒక్కరు కాపాడాలని, అపుడే దేశ గౌరవం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ స్కూల్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్,ప్రిన్సిపాళ్ళు రామిడి సంతోష్, బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతున్నాం









### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** జిల్లాను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు అందరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కలెక్టర్, భారత రాజ్యాంగం ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా రూపొందించబడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలు, ట్రాన్స్?జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో జిల్లాలో ఇప్పటివరకు 5.15 కోట్ల మంది లబ్ధి పొందారని తెలిపారు. రైతు రుణ మాఫీ కింద రూ.849 కోట్ల వరకు రుణాలు మాఫీ చేయగా, రైతు బీమా ద్వారా మరణించిన రైతుల కుటుంబాలకు రూ.367 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదల కోసం 12,863 గృహాల నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాల ద్వారా కోట్ల రూపాయల సబ్సిడీలు అందించినట్లు తెలిపారు. రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ, ధాన్యం కొనుగోలు, పత్తి సేకరణ వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. విద్యా రంగంలో అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఆరోగ్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు, ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. కొడంగల్ వైద్య కళాశాల భవనాల నిర్మాణానికి రూ.124.50 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. అలాగే మహిళా సంఘాలకు రుణాలు, స్త్రీనిధి, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా వేలాది మందికి లబ్ధి చేకూరిందన్నారు. వనమహోత్సవం, అర్బన్ పార్కుల అభివృద్ధి, రోడ్ల విస్తరణ వంటి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, బి.మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజేశ్వరి, సుధీర్?తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాత పుస్తకాలు అందజేసిన సర్పంచ్

- గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న భారతీయ యంగ్ లీడర్స్
- గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్





**తాండూరు జనవరి 26 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం చెన్గెస్ పూర్ గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గణతంత్ర వేడుకలలో గ్రామ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక విద్యార్థులకు సర్పంచ్ ప్రవీణ్ కుమార్ గౌడ్ వాటర్ బాటిల్స్ అందజేశారు. అలాగే ఉపసర్పంచ్ గూడెపు శ్రీనివాస్ సహకారంతో గ్రామీణ పేద విద్యార్థుల చదువును ప్రోత్సహించడం కోసం భారతీయ యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో రాత పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఓ పండుగను తలపించేలా జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉంది అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు భారతీయ యంగ్ లీడర్స్ ద్వారా రాత పుస్తకాలు పెన్నులు అందజేయడం అభినందనీయమని గుర్తు చేశారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు సాంప్రదాయంగ వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి వీరప్ప, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవం





**పరిగి, జనవరి 26 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు యందు ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఉదయం వేళ మొదట విద్యార్థినీ విద్యార్థులు భరతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ గా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న మహానుభావుల, దేశ నాయకుల వేషధారణలో గ్రామంలో ర్యాలీగా ప్రభాతభేరి నిర్వహించారు. అనంతరం పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు గత వారం రోజులుగా పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది ప్రతిభాపాటవాలు ఘనపరిచి విజయం సాధించిన, గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మిట్ట కోడూర్ గ్రామ సర్పంచ్ పి మాణిక్యం బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బుద్ధదేవ్, గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్, మాజీ ఎంపిటిసి జహంగీర్ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య , నర్సింలు, రాజు, కవిత మేడం, పాఠశాల అభివృద్ధి కమిటీ కన్వీనర్, ఈ వెంకటేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి బాలకిషన్ , గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు అనంతరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మహిళా సంఘాల సభ్యులు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయ వంతం చేశారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ స్నేహ మెహ్రా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. అదే సమయంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య ఆత్మే భారత్?ను ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపాయని ఆమె పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాలను కాపాడటం ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో, అంకితభావంతో, మానవీయ దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని పరిష్కరించే ప్రజాస్నేహపూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు. నేర నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు--పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పనలో పోలీసులు మరింత చురుకుగా పనిచేయాలని ఆమె ఆదేశించారు. శాంతియుత, స్నేహపూర్వక సమాజ నిర్మాణానికి ప్రజలు--పోలీసులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వేడుకల ముగింపులో జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఎస్?బీఐ వెంకటపతి రాజు, ఆర్?ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జెండా ఆవిష్కరణ చేసిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుందర్



**మేడిపల్లి, జనవరి 26 (ప్రజా జ్యోతి) :** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమాను సుం దర్ జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు చిర్ర శ్రీధర్ రెడ్డి, సుందర్‌లు మాట్లాడుతూ భారత రాజ్యంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యంగామని భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాజిక న్యాయం జరుగుతుందని రాజ్యంగా ఫలాలు అన్ని వర్గాలకు అందేలా మీడియా పాత్ర ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్వూరి ఎల్లయ్య, కోశాధికారి మారాటి మల్లేష్, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు, నీరుడు అంజన్, కార్యవర్గ సభ్యులు బుషా గణేష్, శేరి కరుణాకర్ రెడ్డి, సభ్యులు సీహెచ్ రవి కుమార్, కొండకింద సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ విలీన పోరాటానికి లోక్‌సత్తా పార్టీ సంఘీభావం

- రిలే నిరహార దీక్షకు తెలంగాణ విభాగం నేతల మద్దతు

**బోయిన్ పల్లి, జనవరి 26.(ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్షకు లోక్ సత్తా పార్టీ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది.లోక్ సత్తా పార్టీ జాతీయ అధ్యక్షులు జయ ప్రకాష్ నారాయణ ఆదేశాల మేరకు, పార్టీ తెలంగాణ విభాగం అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ నాయకులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి, తమ సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ కొనసాగుతున్న నామినేటెడ్ పాలనను వెంటనే రద్దు చేసి, కంటోన్మెంట్ ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి దీక్షా శిబిరానికి వచ్చి, ఈ పోరాటానికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ దీక్ష ద్వారా కంటోన్మెంట్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరాలని ఆకాంక్షిస్తూ, తమ పార్టీ నాయకులను దీక్షా శిబిరానికి పంపిన జయ ప్రకాష్ నారాయణకి, అలాగే సంఘీభావం తెలిపిన సత్యం శ్రీరంగం కి ఎమ్మెల్యే శ్రీగణేష్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## రిలే నిరహార దీక్షకు ప్రొఫెసర్ కోదండరాం సంఘీభావం

- కంటోన్మెంట్ విలీనానికి కేంద్రంపై ఒత్తిడి పెంచాలి





**బోయిన్ పల్లి, జనవరి 26.(ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తూ నామినేటెడ్ వ్యవస్థ ద్వారా కొనసాగిస్తున్న రాచరిక పాలనకు వ్యతిరేకంగా, కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గత ఆరు రోజులుగా రిలే నిరహార దీక్ష చేపడుతున్నారు.కార్ఖానాలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొనసాగుతున్న ఈ దీక్షకు తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ నేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, కంటోన్మెంట్ ప్రాంత ప్రజల బాధ్యతను, అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ నామినేటెడ్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని, కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కంటోన్మెంట్ ప్రాంత ప్రజల సమస్యలు, ఆకాంక్షలు ఢిల్లీ వరకు వినిపించేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పోరాటం విజయవంతమై కంటోన్మెంట్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ దీక్షకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, ఈ ఉద్యమానికి మద్దతుగా దీక్షా శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపిన ప్రొఫెసర్ కోదండరాం కి కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## మెడికవర్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు...

కరీంనగర్ టౌన్, జనవరి 26( ప్రజాజ్యోతి): కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ వైద్య రంగంలో ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఒకప్పుడు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా రాజధానికి వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అన్ని చికిత్సలు కరీంనగర్‌లోనే జరుగుతుండడం ఇక్కడి ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. మెడికల్‌హబ్‌గా మారిన కరీంనగర్‌లో మెడికవర్ ఆసుపత్రి తనవంతు సేవలను నిర్విరామంగా అందిస్తుందన్నారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ బ్యూరో, జనవరి 26( ప్రజాజ్యోతి): కరీంనగర్‌లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య ఆశయాలను ప్రతిబింబించే రాజ్యాంగం కుల, మత బేధాలు లేకుండా సమాన హక్కులు, అవకాశాలు కల్పించిందన్నారు. పౌరుల హక్కులకు రక్షణ కల్పించేది రాజ్యాంగమే నని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించి దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత కావాలి

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

తిమ్మాపూర్ జనవరి 26 ( ప్రజాజ్యోతి ) ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు కాపాడేందుకు ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది అని, ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణ వాయువులాంటివని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతలు అందించిన విలువను పాటించాల్సిన అవసరం ప్రతిపౌరునిపై ఉందన్నారు. అప్పుడు ప్రజల్లో జాతీయ భావం పెంపొందుతుందని, తద్వారా దేశ సమగ్రత మరింత పటిష్టవంతమవుతుందన్నారు.ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్,తిమ్మాపూర్,మానకొండూర్,గన్నేరువరం,శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్, నందగిరి రవీంద్రచారి,ముస్కు ఉపేందర్ రెడ్డి, గోపగోని బస్వాగౌడ్, మానకొండూర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, బెజ్జంకి దేవస్థానం చైర్మన్ జెల్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కరివేద సింగారెడ్డి, మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, ,పోలు రాము, రాములు యాదవ్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి,సిహెచ్ తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మందల బక్కారెడ్డి, బండి మల్లేశం, మ్యాడ తిరుపతిరెడ్డి, నాగిశెట్టి రాజయ్య, ఎండీ ఇర్ఫాన్,మడుపు ప్రేమ్ కుమార్, కోండ్ర సురేష్, తాళ్లపల్లి నరేష్, మాశం రామకృష్ణ, బందెల మహేందర్, రేవెల్లి రాజలింగు, పిట్టల సత్తయ్య, మర్రి కొమురయ్య, అరుణ్, గట్టు తిరుపతి, పలకల మహేందర్ రెడ్డి, చిలువేరు శ్రీనివాసరెడ్డి, బైర సంతోష్, పులి సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, గంగ తిరుపతి, చెట్టి రాజు, గాధం స్వామి, రావుల నర్సయ్య, రావుల నర్సయ్య,బొనగం శ్రీనివాస్, బోనగరి అర్జున్,పుర్మ నారాయణ రెడ్డి, కోరుకొప్పుల శ్రీనివాస్,బండిపెల్లి సత్యం, గంగుల అయిలయ్య,చింతల శ్రీధర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్,విజయేందర్, తిరుపతిరెడ్డి, నాంపెల్లి తిరుపతి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి,జనగాం రాజయ్య,రమేష్, మహేశ్,షారుఖ్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బిఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన యువకునికి ఘన సన్మానం

ఎండపల్లి,జనవరి 26 (ప్రజా జ్యోతి): ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జాబితాలో బిఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన పొన్నం మణిని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండవ వార్డు సభ్యులు చేనెల్ల వేణు ఆధ్వర్యంలో,మాల సంక్షేమ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు, కాగా బిఎస్ఎఫ్ ఉద్యోగానికి ఎంపికైన పొన్నం మణి కి, గ్రామస్తులు అభిమానులు,మిత్రుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి, ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గౌరీ చంద్రమౌళి,మూల ప్రశాంత్, యూత్ సభ్యులు, పాల్గొన్నారు



# అభివృద్ధి – సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### వైద్య–విద్య రంగాల్లో పురోగతి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 26( ప్రజాజ్యోతి):



అభివృద్ధి – సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం అమరవీరులు, రాజ్యాంగ నిర్మాతలకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్లు, గృహ జ్యోతి ద్వారా జీరో విద్యుత్ బిల్లులు అమలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా రుణమాఫీ, రైతు భరోసా, బీమా వంటి పథకాలతో రైతులకు ఆర్థిక భరోసా కల్పించామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు, వైద్య–విద్య రంగాల్లో పురోగతి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు సొంత ఇళ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. పౌరసరఫరాల శాఖ ద్వారా భారీగా ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా చెల్లింపులు చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, ఆరోగ్య మహిళ కార్యక్రమం, ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న విద్యా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. జిల్లా అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, జర్నలిస్టులు, జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు

- **అర్హత ఉన్న చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాల అమలు**
- **జిల్లా వ్యాప్తంగా 24 వేల 603 నూతన రేషన్ కార్డులు జారీ**
- **సన్న వడ్లు పండించిన 1.3 లక్షల రైతులకు 137 కోట్ల 81 లక్షల బోనస్ జమ**
- **26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 9 లక్షల 21 వేల గ్యాస్ సిలిండర్ లు సరఫరా**
- **111 కోట్ల 54 లక్షల ఖర్చుతో లక్షా 34 వేల గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా**
- **విద్యా, వైద్య శాఖల పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక కార్యాచరణ**
- **గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జాతీయ జెండా ఆవిష్కరించి తన సందేశాన్నిచ్చిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, ( ప్రజాజ్యోతి), జనవరి 26: ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పని తీరు ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, తో కలిసి పాల్గొని పోలీసు గౌరవం వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తన సందేశం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అర్హులైన నిరు పేద కుటుంబాలకు రేషన్ అందించాలనే




లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా 24 వేల 603 రేషన్ కార్డులు జారీ చేయడం ద్వారా అదనంగా 86,734 మంది పేదలు రేషన్ ద్వారా సన్న బియ్యం పోందుతున్నారని, ఖరీఫ్ 2024-25 సీజన్ కు సిఎంఆర్ రైస్ డెలివరి 100 శాతం పూర్తి చేసి పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగం ఆధునీకరించేందుకు ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునః ప్రారంభించి, జిల్లాలో 61 మంది రైతులను ఎంపిక చేసి 23 లక్షల 36 వేల రూపాయల సబ్సిడితో వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. 46 వేల 507 మంది రైతుల నుండి 3 లక్షల 10 వేల 450 మెట్రిక్ టన్నుల సన్న వడ్లు కొనుగోలు చేసి 137 కోట్ల 81 లక్షల బోనస్ రైతుల ఖాతాలలో జమ చేశామని అన్నారు. జిల్లాలో కోటి 68 లక్షల రూపాయల సబ్సిడితో మరో 3180 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట విస్తరించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మహాలక్ష్మీ పథకం క్రింద జిల్లాలోని 1,18,781 మంది లబ్దిదారులకు 9,30,027 గ్యాస్ సిలిండర్లను 26 కోట్ల 31 లక్షల సబ్సిడితో 500 రూపాయలకే పంపిణీ చేశామని , ఆర్టిసి బస్సులలో మహిళలు





ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా 169 కోట్ల 29 లక్షల రూపాయలను ఆదా చేసినట్లు తెలిపారు. జిల్లాలో నిరుపేదలకు 6166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి లబ్దిదారులకు ప్రతి వారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్న 1,34,896 మంది కుటుంబాలకు 111 కోట్ల 55 లక్షల సబ్సిడి భరించి జీరో బిల్ జారీ చేశామని అన్నారు. టీజీ రెడ్కో ద్వారా మంథని, నంది మేడారం, శ్రీరాంపూర్, అప్పన్నపేట లో 12 కోట్ల రూపాయల వ్యవయంతో 1 మెగా వాట్ సామర్థ్యం చొప్పున విద్యుత్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యం" అని చెప్పిన మహాత్మ గాంధీ స్ఫూర్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో నరేగా క్రింద జిల్లాలో 66 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 45 వేల 695 కుటుంబాలకు ఉపాధి చేకూర్చామని, జిల్లాలో 7716 మంది స్వశక్తి సంఘాలకు 477 కోట్ల 86 లక్షల రూపాయల బ్యాంకు లింకేజ్ రుణాలను, వడ్డి లేని రుణాల పథకం క్రింద 8 కోట్ల 48 లక్షల నిధులు విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళలకు ఆర్థిక , వ్యాపార నిర్వహణలో శిక్షణ ఇచ్చుటకు పెద్దపల్లి లోని రంగంపల్లి వద్ద వీ- హబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద మన జిల్లాలో 91 కోట్ల 14 లక్షలు ఖర్చు చేస్తూ 37 వేల 53 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని ఆసుపత్రి వద్ద చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, నంది మేడారంలో 5 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేశామని, 51 కోట్లతో జిల్లా కేంద్రంలో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథనిలో చేపట్టిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. 187 కోట్ల 23 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 18 కొత్త రొడ్లు, 119 కోట్లతో కునారం ఆర్.ఓ.బి, 160 కోట్ల 30 లక్షల రూపాయలతో గోదావరిఖని లో చేపట్టిన 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. 2025-26 సంవత్సరంలో 18 జాబ్ మేళాలు నిర్వహించి 290 మంది యువతకు ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు . అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 16 కోట్ల 77 లక్షల ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పించామని, 41 లక్షలతో 468 పాఠశాలలకు గ్యాస్ సిలీండర్ లు, స్టవ్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్టీ, ఎస్సి, బీసీ, మైనార్టీ గురుకుల ద్వారా విద్యార్థులకు పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు విజయవంతంగా ఎన్నికలను నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయతీ పరిపాలన పై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, డి.వేణు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, పోలీస్ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ప్రజా జ్యోతి సఫలీకృతం

- **ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు నిలవాలి**
- **ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా జ్యోతి దిన పత్రిక కీలక పాత్ర పోషించాలి**
- **ప్రజలను చైతన్యపరిచే ప్రజా జ్యోతి దిన పత్రిక ద్వారా రావాలి**
- **బీర్ పూర్ మండలంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన తాసిల్దార్, ఏఓ**



బీర్ పూర్, జనవరి 26 (ప్రజా జ్యోతి): ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ పరిష్కరించడంలో ప్రజా జ్యోతి దినపత్రిక సఫలికృత మైందని బీర్ పూర్ మండల తాసిల్దార్ సుజాత అన్నారు. బీర్ పూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను తాసిల్దార్ సుజాత ఆవిష్కరించారు అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రజా జ్యోతి దినపత్రిక ఉండాలని ప్రజా సమస్యల పరిష్కరించడంలో పత్రికలు ముందుండాలని అన్నారు. పత్రికల వల్లనే ప్రజలకు సమాచారం ఎప్పటికప్పుడు తెలుస్తుందని పత్రికల వల్లనే తెలియని విషయాలను కూడా సమాచారం తెలుసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ అన్నారు. బీర్ పూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల వ్యవసాయ అధికారి తిరుపతి ఆవిష్కరించినారు. అనంతరం వారు మాట్లాడుతూ దినపత్రిక ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి చెడును ప్రచారం చేయకుండా మంచినీ ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం పత్రికల పైన ఉందని ఆయన అన్నారు మంచి సమాచారం అందిస్తూ ప్రజా జ్యోతి దినపత్రిక ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. అలాగే నేటి యువత చెడు దారి పట్టకుండా పత్రికలు ప్రోత్సహిస్తూ చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పత్రికల పైన ఉందని అందులో భాగంగా ప్రజా జ్యోతి దినపత్రిక సమాజంలో జరుగుతున్న చెడును వెలిగితీస్తూ మంచి జరిగే విధంగా చూడాలని కోరారు.ప్రజాధారణలో ముందుకెళ్తున్న ప్రజా జ్యోతి దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల నాయకులు మాజీ ఎంపీపీ మాసర్తి రమేష్, బీర్ పూర్ గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, మున్నూరు కాపు సంఘ సభ్యులు అనతి కాలంలోనే ప్రజాధారణ పొందిన ప్రజా జ్యోతి దినపత్రిక పాఠకుల హృదయాలను గెలిచి ప్రజాధారణ పొందిందని నాయకులు అన్నారు. బీర్ పూర్ మండల కేంద్రంలో నాయకులు, మున్నూరు కాపు సభ్యుల ఆధ్వర్యంలో ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా జ్యోతి దినపత్రిక ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వ సహకారంతో వాటి పరిష్కారానికి దృఢ సంకల్పంతో పనిచేస్తుందని యజమాన్యం నిక్కచ్చి వార్తలు అందిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. పత్రికా రంగంలో మంచి గుర్తింపు సాధించాలని ప్రజా జ్యోతి దినపత్రిక యజమానియానికి పాఠకులకు ఈ సందర్భంగా ఆర్థిక, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ముందస్తు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపి ఫిబ్రవరి నెలలో జరుగుతున్నటువంటి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానము పలికారు.

ఈ కార్యక్రమంలో బీర్ పూర్ మండల అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాహుల్, శ్రీనివాస్, ఏఈవో వినోద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, టెంపుల్ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్,

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

చొప్పదండి, జనవరి 26 (ప్రజా జ్యోతి): 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన



సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరణ చేశారు. తదనంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,గ్రామ శాఖ అధ్యక్షులు,మహిళా నాయకులు కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







– పాల్గొన్న ఏరియా జీఎం షాలేం రాజు – ఉత్తమ కార్మికులకు సన్మానం

**కొత్తగూడెం సింగరేణి (సింగరేణి )జనవరి 26:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తేదీ:26.01.2026న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయములో ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా ఉదయం 8.45 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగినది. అనంతరము కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఏ. ఉప్పేందర్ బాబు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 77వ గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ప్రధాన వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం, రుద్రంపూర్ లో ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగినది. అనంతరం ఎస్‌డపిసి, ప్రైవేట్ సెక్యూరిటి గార్డ్స్ వివిధ పాట శాలల విద్యార్ధుల కవాతును గౌరవ ముఖ్య అతిది శ్రీ ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా గారు స్వీకరించారు. తదుపరి ముఖ్య అతిది శ్రీ ఎం. షాలేం రాజు గారు ఉద్యోగులను అందరినీ ఉద్దేశించి తమ సందేశాన్ని ఇచ్చినారు. అనంతరం కొత్తగూడెం ఏరియా లో వివిధ గనుల్లో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన 5 మంది 1) కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతిఖని, 2) వళ్ళాల సాంబ మూర్తి , కోల్ కట్టర్, పద్మావతిఖని, 3) ఎం. రామ కృష్ణ ప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికె కోల్ మైన్స్, 4) చిల్లపల్లి. రామకృష్ణ, సర్వేయర్, వికె కోల్ మైన్స్ 5) కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. తదుపరి పాటశాలల విద్యార్ధి విద్యార్ధులతో దేశ భక్తికి సంభధించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అలాగే చిన్నారులు వివిధ స్వాతంత్ర సమరయోధుల వేషధారణలను ధరించి ఆహ్వానితులను అలరించినారు. చివరిగా పాటశాలల ప్రధానోపాధ్యాలు మరియు ఈ వేడుకల నిర్వహణలో బాగస్థులైన సంబంధిత డిపార్ట్మెంట్ వారిని మెమెంటో లను బహుకరించినారు. చివరగా గోవర్ధన హరీష్, డివై పర్సనల్ మేనేజర్ వందన సమర్పణతో ఈ కార్యక్రమము ముగిసినది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... మన దేశం ఏటేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ తన ప్రతిభను మరింత మేరుగుపరుచుకుంటూ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అగ్ర దేశాల సరసన నిలిచింది అనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. డిమాండ్ కి తగిన విధంగా ఇందన అవసరాలను తీరుస్తూ విద్యుత్తు తో పాటు మరిన్ని అనుబంధ సంస్థలకు అవకాశాలను కల్పిస్తున్న సంస్థ మన బొగ్గు పరిశ్రమ. 138సంవత్సరాల చరిత్ర కలిగిన మన సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశం లోని ఇందన అవసరాలను తీరుస్తున్న అతి పెద్ద బొగ్గు పరిశ్రమ అని అన్నారు. బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా పవర్ ఉత్పాదనలో కూడా మన సంస్థ ముందుకు సాగుతునంధుకు సంతోషముగా ఉన్నది. అన్ని ఏరియాలలో సోలార్ ప్లాంట్లను వేగవంతముగా నిర్మాణం చేపట్టి సోలార్ విధ్యుత్ ను ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. సంస్థ అభివృద్ధికి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణ మరియు నాణ్యత తో కూడిన బొగ్గును వినియోగుదరులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు తమ విధులను సమర్దవంతంగా, సక్రమంగా రక్షణతో నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయవలసి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. జి కే ఓ సిని మూసివేస్తున్నందున, కొత్తగూడెం ఏరియా విస్తరణలో భాగముగా ప్రస్తుతము ఉన్న వికే-7 భూగర్భ గనిని వికే కోల్ మైన్స్ ఉపరితల గనిగా చేయుటకు నూతనంగా అనుమతులు రావడం జరిగింది, ఈ వికే కోల్ మైన్స్ ఉపరితల గని మట్టి తొలగించు పనులు కూడా జరుగుచున్నవి, అతిత్వరలోనే బొగ్గు ఉత్పత్తి ని చేయనున్నామన్నారు. సి.ఎం.పి.ఎఫ్. గ్రాట్యుటీ , ఇతర టర్మినల్ బెనిఫిట్స్ వీలైనంత త్వరగా సిటిల్ అవ్వటానికి అన్నీ చర్యలు తీసుకున్నామని, అంతేకాకుండ సి.ఎం.పి.ఎఫ్ చేసే ప్రక్రియను ఆన్లైన్ చేపట్టుట వలన మరింత త్వరగా సెటిల్ అయ్యేలా ప్రణాళికలు చేసి జీరో పెండెన్సీ తో సిఎంపిఎఫ్ క్లెయిమ్ లను దిగిపోయిన కార్మికులకు త్వరితగతిన సెటిల్మెంట్ అయ్యేలా చేస్తున్నాము. కొత్తగూడెం లో పనిచేయు కార్మికుల కొరకు 3 ఇంక్లైన్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు అధికారుల కొరకు నిర్మించిన క్వార్టర్ లను వారికి అర్హత తగ్గట్టుగా కేటాయించడం జరిగిందని అలాగే ఉద్యోగుల కొరకు నిర్మించిన క్వార్టర్ లను అతి త్వరలోనే కౌన్సిలింగ్ నిర్వహించి అర్హతకు తగ్గట్టుగా వారికి కేటాయిస్తామన్నారు. సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సేవా సంస్థ ద్వారా రామవరం, రుద్రంపూర్, గౌతంపుర్ మరియు సత్తుపల్లి ప్రాంతాలలో కార్మికవాడ లలో, స్వయం ఉపాధి కల్పన కొరకు గృహిణులకు మరియు యువతులకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్సు లలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎంవి. నరసింహారావు, ఎస్.ఓ. టు జి.ఎం. శ్రీ జివి కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏ.జి.ఎం. (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా రక్షణ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డిజిఎం (ఐఈడి) ఎన్. యోహన్, డిజిఎం(ఈ ఢఎం) లు జె. క్రిస్టోఫర్, ఐ.వి.ఎస్.బి లక్ష్మణమూర్తి, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో మరియు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీవాణి స్కూల్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలు

– చిన్నారులు రుద్రమదేవి, పోలీస్, ఆర్మీ, అల్లూరి సీతారామరాజు వేసాధారణ





**సుజాత నగర్ ప్రజాజ్యోతి జనవరి 26 :** మండలం లో శ్రీవాణి స్కూల్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపున్నారు. ఈ గణతంత్ర దినోత్సవముందు రెండు రోజులు క్రీడలు ఆడించి గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవ రోజున బహుమతులు అందజేశారు. చిన్నారులు రుద్రమదేవి, పోలీస్, ఆర్మీ, అల్లూరి సీతారామరాజు వేసాధారణలో అక్కడ వున్న ప్రతి ఒక్క రిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి 26న భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. 1950 జనవరి 26న భారతదేశానికి స్వంత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఈ రోజున భారతదేశం ఒక గణతంత్ర దేశంగా మారింది. గణతంత్ర దినోత్సవం మనకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలను గుర్తు చేస్తుంది. ఈ రోజు దేశ రాజధాని న్యూఢిల్లీలో భారీగా పరేడ్ నిర్వహిస్తారు. ఇందులో భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం తమ శక్తిని ప్రదర్శిస్తాయి. వివిధ రాష్ట్రాల సాంస్కృతిక శకటాలు కూడా ఆకర్షణీయంగా ఉంటాయి. పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మన దేశానికి సేవ చేసిన వారికి ఈ రోజున పద్మ శ్రీ అవార్డులు వంటి గౌరవాలు అందజేస్తారు.

## దమ్మపేటలో హనుమాన్ నామస్మరణ మహోత్సవం

– 108 చాలీసా పఠనంలో ఎమ్మెల్యే జారె




**దమ్మపేట, జనవరి.26(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా బృందం ఆధ్వర్యంలో 108 హనుమాన్ చాలీసా పఠన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ చాలీసా పఠనంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో నైతిక విలువలను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, శాంతి స్థాపనకు దోహదపడతాయని అన్నారు. సంతాన వేణుగోపాల స్వామి, హనుమాన్ స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ చాలీసా బృంద సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ అశోక్ రెడ్డి



**అశ్వాపురం, జనవరి 26,ప్రజాజ్యోతి దినపత్రిక** సమాజంలో తనకంటూ గుర్తింపు వేసుకుంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ పాఠకుల్లో ప్రత్యేక ఆదరణ సంపాదించిన పత్రిక ప్రజాజ్యోతి అని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం అశ్వాపురంలో ఆయన ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా నిక్కచ్చిగా రాస్తూ అతి తక్కువ కాలంలోనే లక్షలాది మంది పాఠకులను సంపాదించుకున్న పత్రిక ప్రజా జ్యోతి అని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలో ముందున్న ప్రజా జ్యోతి దినపత్రిక యాజమాన్యాన్ని సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అశ్వాపురం ప్రధాన కార్యదర్శి పగడాల రామిరెడ్డి, సహాయ కార్యదర్శులు గద్దల ఏడుకొండలు, కె.వి.రెడ్డి, దేవేందర్, ప్రజా జ్యోతి దినపత్రిక రిపోర్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతోనే ఆరోగ్యం, సమానత్వం

– తోడితలగూడెం సర్పంచ్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**కారేపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి:** ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యం, సమానత్వం సోదర భావం కలుగుతాయని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని తోడీతలగూడెం గ్రామంలో సర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్ ఆధ్వర్యంలో నాలుగు మండల స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా మాజీ ఎమ్మెల్యే పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ప్రియాంక కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసిక శారీరక దృఢంగా, సమానత్వంగా, సోదర భావంతో కలిసిమెలిసి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర వీరన్న, భూక్యా రాం కిషోర్,వాంకుడోత్ విజయ్, గుగులోతు హరు. రవి,రాహుల్, సుజాత, కళ్యాణ్, సుధాకర్, థామస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కారేపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయంలో, విద్యాలయాలలో అధికారులు, ఉపాధ్యాయులు జండా ఆవిష్కరణ చేశారు. మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో, విద్యాలయాలలో, అంగన్వాడి విద్యాలయాలలో గణతంత్ర వేడుకల్లో భాగంగా జండా వందనం నిర్వహించారు. ఇందులో భాగంగా గేటు కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ పూసం ఎల్లయ్య జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కె. అనూష, సర్పంచ్ పూసం ఎల్లయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం నిర్మించుకొని జనవరి 26 నుంచి భారతదేశం పూర్తి సార్వభౌమత్వంతో స్వతంత్రంగా మన చేత మనమే పరిపాలించుకునే విధంగా రాజ్యాంగ అమలుని చేసుకున్నాము. దేశంలో లౌకిక సమానత్వం, సోదర, ప్రేమ, అనురాగాలతో ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి పాటుపడే విధంగా రాజ్యాంగ నియమ నిబంధనలను ఈరోజు నుంచి దేశంలో అమలు చేసుకున్నందుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము. ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలో పొందుపరచుకున్నటువంటి నియమ నిబంధనలను అందరం పాటించాలని వారు అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో జండా వందనం నిర్వహించిన తర్వాత నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్, ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ని అంగన్వాడి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, నాగమణి, విజయ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థులు, హై స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిభా విద్యాలయంలో గణతంత్ర సంబరాలు



**కారేపల్లి, జనవరి 26, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు స్పెషల్ అధికారి ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, మేమంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఓ మాట్లాడుతూ భారత రాజ్యాంగం విద్యార్థులకు కల్పించిన హక్కులను, ప్రతి పౌరుడు రాజ్యాంగ పలాలను ఏ విధంగా వినియోగించుకోవాలి, రాజ్యాంగ ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ఉపాధ్యాయులు, అధ్యాపకులు , విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ భూక్యా చిన్నయ్య



**రఘునాథ పాలెం ప్రజా జ్యోతి:** రఘునాథ పాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీ ఆవరణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ భూక్య చిన్నయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవ వేడుక గురించి పిల్లలను వివరించడం జరిగింది. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలందరూ సహకరించాలని తోడ్పడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ భీమ్‌ల పంచాయతీ సెక్రెటరీ సిరిగిరి రూపా దేవి, ఎంపీపీ ఎస్ కోర్లబోడు తండా ప్రధాన ఉపాధ్యాయులు,మూర్తి, ఉపాధ్యాయులు గుర్రం కేశవరావు.గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా వెంగల్, బాలు, కృష్ణ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్, క్యాంపు కార్యాలయంలోని మహాత్మాగాంధి విగ్రహానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### టిడబ్ల్యూజేఎఫ్ ( హెచ్-2843) యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగర ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో నగర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ,



1950 జనవరి 26 తేదీ రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి భారత్ గణతంత్ర దేశంగా మారింది. దీనిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగం తేదీ కావున ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర వేడుకలు జరుపుకోవాలని దేశంలో మహనీయులు మేధావులు నిర్ణయించారు. ఆనాటి నుండి మన భారత దేశంలో రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సార్వభౌమాధికారం ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది దేశభక్తి, రాజ్యాంగ విలువలు, ప్రజాసామ్యంకు ప్రాధాన్యత పై సందేశం ఇచ్చారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి భారత పౌరుడు గౌరవించాలని,ఇదే సమయంలో దేశ అభివృద్ధికి పాటుపడలని ఆయన పిలుపునిచ్చారు. దేశం లో నల్గొవా స్తంభంగా మీడియా ఉందని సమాజానికి మార్గదర్శిగా నిలవాలని, సత్యం, నైతిక విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రోత్సహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ చక్రవర్తి,నానబాల రామ కృష్ణ, ఖమ్మం జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్,టీ.బీ.జె.ఎ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా,వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్,టీ.బీ.జె.ఎ జిల్లా కోశాధికారి శ్రీధర్, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్,నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, నగర ఉపాధ్యక్షులు షేక్ సొందుమియా,కార్యదర్శి నాయిని స్వాతి,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్, దునక శ్రీను,ప్రసాద రావు, సహాయ కార్యదర్శి కరాటే వేణు, మొగలి నాగేశ్వరరావు, తానంగి బిక్షం,ఈ.సి రాంబాబు,పాగాయోనా మరియు ఫెడరేషన్ నాయకులు సుదగాని కరుణాకర్,కుమార్,కప్పల మధు, కళ్లేపల్లి లింగయ్య, నలమాస్ మహేష్, కె.నాగకృష్ణ,వి.నరేష్, పి.సంతోష్ కుమార్,టి.రామక్రిష్ణ,కె.నాగరాజు, సి.హెచ్.పూర్ణచందర్,అల్లావుద్దీన్, మధు.బంక,ఎల్.రామ్మూర్తి, జ్యోతి తదితరులు పాల్గొని వేడుకలకు మరింత వైభవం చేకూర్చారు. గణతంత్ర దినోత్సవాన్ని ఐక్యత, దేశభక్తి భావంతో జరుపుకోవాలని పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

మొదటిపేజీ తరువాయి..

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమ చరిత్రలేని బిజెపి పార్టీ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు.

# రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు సాగాలి

- బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి
- బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన అవసరం ఉంది
- ఉత్తమ అధికారులకు, ఉత్తమ సింగరేణీయులకు సన్మానం...
- సింగరేణి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న సింగరేణి సిఎండి కృష్ణ భాస్కర్

కొత్తగూడెం, జనవరి 26: కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి. కృష్ణ భాస్కర్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఎస్&పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ పతాక ఆవిష్కరణ చేశారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (పి&పి) కే.వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధముగా సింగరేణి కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్స్, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, కలర్ పార్టీ, బ్యాండ్ పార్టీ బృందాలు గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) చేశారు.

ఈ సందర్భంగా సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ... సింగరేణి ఉద్యోగులకు, కార్మికులకు, అధికారులకు, సూపర్వైజర్ సిబ్బందికి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక ప్రజలకు, పాత్రికేయులకు రిపబ్లిక్ డే సందర్భంగా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎంతోమంది దేశ భక్తుల త్యాగాల ఫలితంగా మనం స్వాతంత్రాన్ని సంపాదించుకున్నాం. స్వాతంత్రం తరువాత మన దేశాన్ని ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం అని దీని ప్రకారం భారతీయులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించబడ్డాయి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్యాలతో దేశంలో జీవించే అవకాశం దక్కింది. అనేక కులాలు, మతాలు, భాషలు ఉన్న మన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంతో ముందుకు నడవడానికి మన రాజ్యాంగమే ప్రధాన కారణము, మార్గదర్శి కూడా అని, రాజ్యాంగం చూపిన బాటలో మన దేశం ఇప్పటివరకు సంపూర్ణ ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ ప్రగతి పథంలో ముందుకు పోతోంది. మనతో పాటు స్వాతంత్రం సాధించిన అనేక దేశాల్లో తిరుగుబాట్లు, సైనిక పాలనలు నడుస్తుండగా మన దేశం మాత్రం పూర్తి ప్రజా స్వామ్యంతో ముందుకు పోతోంది. ఇది మన యొక్క రాజ్యాంగం గొప్పతనం అని చెప్పక తప్పదు. రాజ్యాంగాన్ని అమలు జరుపుకున్న ఈ దినం ఎంతో సుదినం ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం, దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి త్యాగాలు చేసిన మహనీయులకు మన అందరి తరపున జేజేలు పలుకుదాం అని తెలిపారు.

రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మన దేశ ప్రగతికి తమ వంతుగా కృషి చేయాలని కోరుతున్నాను. దేశంలో అనేక ప్రభుత్వ సంస్థలు ఉన్నాయి వీటిలో కొన్ని సంస్థలు మాత్రమే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఇప్పటికీ కొనసాగుతూ ముందుకు పోతున్నాయి. వీటిలో మన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కూడా ఒకటి. 1990 దశకంలో తీవ్ర నష్టాలతో రెండు సార్లు బి.ఐ.ఎఫ్.ఆర్ వరకు నివేదించబడినప్పటికీ కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాలు సమిష్టిగా పని చేసి దీనిని రక్షించుకున్నారు. ఇప్పటి వరకు మనం దేశంలోనే ఒక అగ్రగామి సంస్థగా వెలుగుతూ వచ్చాము. అయితే నేడు మనం ప్రభుత్వ సంస్థల తోపాటు ప్రైవేటు సంస్థలతో కూడా బొగ్గు మార్కెట్ లో పోటీ పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారిన ప్రభుత్వ విధానాల ప్రకారం మనం కూడా పోటీ మార్కెట్లో నిలబడటం కోసం అత్యుత్తమ పనితీరు, నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇప్పటి వరకు బొగ్గు రంగంలో ప్రభుత్వ సంస్థలదే ఆధిపత్యంగా ఉన్నది కానీ ఇకపై ఆ పరిస్థితి ఉండపోవటం లేదు. దేశంలో ఉన్న విద్యుత్ సంస్థల వారు తమకు నచ్చిన చోట నాణ్యమైన బొగ్గును కొనుగోలు చేసే వెసులుబాటు ఇప్పుడు కల్పించబడింది. గతంలో మాదిరిగా మన దగ్గర కొనాలి అనే నిబంధన కానీ, అనుబంధం గానీ ఇకపై కొనసాగుతుందన్న భరోసా లేదు.

మనం నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మినప్పుడు మాత్రమే ఈ పోటీ మార్కెట్లో నిలబడుతాం. కాని మన సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి ఖర్చు ఇతరులతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉంది దీనిని తగ్గించుకోవడం కోసం మనం ప్రయత్నిస్తున్నప్పటికీ అది పూర్తిగా సఫలం కావడం లేదు. బొగ్గు ఉత్పత్తి ధర ఖచ్చితంగా తగ్గించుకోవలసిన పరిస్థితులు మన ముంగిట్లోకి వచ్చాయి. ఉత్పత్తి ఖర్చు తగ్గిస్తేనే మనం తక్కువ ధరకు బొగ్గు అమ్మగలుగుతాం. అప్పుడు మాత్రమే వినియోగదారుడు మన దగ్గర బొగ్గు కొంటారన్న విషయాన్ని ప్రతి ఒక్కడూ గుర్తించాలి. బొగ్గు ధర ఒక్కటి కాదు నాణ్యత ప్రమాణాలు కూడా పాటించాలి. నాణ్యత తక్కువ ఉన్న బొగ్గును మన వినియోదారులు తీసుకోవడం లేదు. ఎటువంటి మొహమాటం లేకుండా నాణ్యత లేని బొగ్గు మాకు వద్దు అని చెప్తున్నాడు ఇది అందరూ ఆలోచించాల్సిన విషయం. బొగ్గు అమ్ముకుంటేనే మనం మన కంపెనీని నడపగలం, మన ఉద్యోగులకు జీతాలు చెల్లించగలం. మరి మన బొగ్గును మార్కెట్ లో అమ్ముకోవాలి అంటే మన బొగ్గు ధర తగ్గాలి, నాణ్యత ప్రమాణాలు పెంచాలి. ఇవి రెండే ఇప్పుడు మన ముందు ఉన్న అత్యంత కీలకమైన సవాళ్లు ఈ సవాళ్లను అధిగమించడానికి ప్రతి అధికారి, ఉద్యోగి కార్మెకుడు, సూపర్వైజర్ ప్రతీ ఒక్కరూ కృషి చేసినప్పుడు మాత్రమే మన కంపెనీకి భవిష్యత్తు ఉంటుంది. ఆ దిశగా ప్రతీ ఒక్కడూ పని చేయాలని, వినియోగదారుల విశ్వాసం పొంది ముందుకు పోవాలని కోరుతూ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగించారు.

**- ఉత్తమ అధికారులకు, ఉత్తమ సింగరేణీయులకు సన్మానం...**

77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సంధర్భముగా ఎం.విజయ భాస్కర్ రెడ్డి, జనరల్ మేనేజర్, బెల్లంపల్లి ఏరియా ను ఉత్తమ సింగరేణియన్ గా మరియు ఉత్తమ అధికారులుగా జి ఎం.షాలెమ్ రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా, ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్, ప్రాజెక్ట్ మేనేజర్, జేవిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, ఏ.గంగాధర శివ ప్రసాద్, అడిషనల్ మేనేజర్, జేకేఓసి, ఇల్లందు ఏరియా, జే.వీరభద్రుడు, డిజిఎం(ఈ&ఎం), పికేఓసి, మణుగూరు ఏరియా, డి.శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్, ఆర్జి-1 ఏరియా, మనోజ్ కుమార్, అడిషనల్ మేనేజర్, ఓసిపి-III, ఆర్జి-II ఏరియా, ఏ.ఉదయ భాస్కర్, ఖైరిగూడ- ఓసిపి, బెల్లంపల్లి ఏరియా, బి.సత్యనారాయణ, హెడ్ఓవర్ మ్యాన్,కేకేఓసిపి, మందమర్రి ఏరియా, కే.సమ్మి రెడ్డి, ఎస్‌డిఎల్ ఆపరేటర్, ఆర్కేఎన్‌టి, శ్రీరాంపూర్ ఏరియా, కే.బాబూలాల్, ఈపి ఆపరేటర్, పికేఓసి, మణుగూరు ఏరియా, జి.బసవ సింగ్, జనరల్ ఆసిస్టంట్, కోయగూడెం ఓసిపి, ఇల్లందు ఏరియా, బి.సురేష్ బాబు, ఎలెక్ట్రీషియన్(ఓసిపి) వికెసిఎం, కొత్తగూడెం ఏరియా, కే.వెంకటేశ్వర్లు, ఈ.పి.ఆపరేటర్, జేసిఆర్ఓసి, సత్తుపల్లి ఏరియా, కే.శశిధర్, సీనియర్ ఆసిస్టంట్, ఎస్‌టిపిపి, ఎం.సత్యనారాయణ, ఫోర్మెన్, నైనిలను సన్మానించారు.

డాక్టర్ ఆర్.కృష్ణ మూర్తి, డివై.సిఎంఓ(స్పెషలిస్ట్), మెయిన్ ఆస్పత్రి, కొత్తగూడెం వారికి డాక్టర్ బి.ఎన్.కేశవ రావు మెమోరియల్ అవార్డును అందించారు. సింగరేణి సంస్థ వ్యాప్తముగా నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ 5.0 లో ఉత్తమ ఏరియా గా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా కు, స్వచ్ఛతా హి సేవ-2025



డిజిఎం(ఈ&ఎం) జిడికే-ఓసి I , ఆర్జి-III ఏరియా, పి.వేణు,డిప్యూటీ మేనేజర్,(ఎఫ్ఎంఎంసి) , ఏఎల్‌పి ఏరియా, ఆర్.శ్రీనాధ్, అడిషనల్ మేనేజర్, కేటికే-8 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.కోటయ్య, ఎస్ఈ(ఈ&ఎం), గోలేటి సిహెచ్‌పి, బెల్లంపల్లి ఏరియా, ఎం.వెంకటేష్, డిప్యూటీ మేనేజర్, కాశీపేట్-1 ఇంక్లయిన్, మందమర్రి ఏరియా, ఐ.శ్రీనివాస్, కాలరీ మేనేజర్, ఎస్ఆర్‌పి ఓసిపి ఇంక్లయిన్, శ్రీరాంపూర్ ఏరియా, ఎం.మదన్ మోహన్, జిఎం(ఈ&ఎం) పిసిఎస్, ఎస్‌టిపిపి, శ్రీ టి.ఆనంద్ సుధాకర్, మెడికల్ సూపరింటెండెంట్, మెయిన్ ఆసుపత్రి, కార్పొరేట్, మరియు ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులలో ఉత్తమ సింగరేణియన్ లయిన కే.కమల్ కుమార్, సపోర్ట్ మ్యాన్, కేటికే-1 ఇంక్లయిన్, భూపాలపల్లి ఏరియా, ఎం.సాంబయ్య, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే- ఓసి-1, ఆర్జి-III ఏరియా, శ్రీ బి.ఓదెలు, ఎస్‌డిఎల్/ ఎల్‌హెచ్‌డి ఆపరేటర్, అడ్రియాల ప్రాజెక్ట్, పి.మల్లా రెడ్డి, హెడ్ఓవర్ మ్యాన్, జిడికే. ఓసిపి-III,ఆర్జి-II ఏరియా, సిహెచ్.రాఘవ రెడ్డి, ఫిట్టర్(ఓసిపి) జిడికే-సిఎం(2, 2ఏ & 5), ఆర్జి-I ఏరియా, జి.రమేష్, హెడ్ఓవర్ మ్యాన్, కార్యక్రమంలో ఉత్తమ ఏరియాగా ఎంపిక అయిన మణుగూరు ఏరియా, ఉత్తమ మొదటి ఏరియాగా ఎంపిక అయిన కార్పొరేట్ ఏరియా లకు ట్రోఫీలను అందించారు. అనంతరం కొత్తగూడెం లోని వివిధ కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు సంస్కృతిక ప్రదర్శనలు చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా సింగరేణి ఛైర్మన్& మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్, విశిష్ట అతిథులుగా డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్ ( పి&ఎం) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ&ఎం) ఎం.తిరుమల రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్‌టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్&పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## చైనా మాంజాకు మరొకరు బలి

మొదటిపేజీ తరువాయి..

రహదారి వద్ద గాలిపటం చైనా మాంజా ఐదేళ్ల చిన్నారి నిష్విక ఆదిత్య మెడకు బలంగా చుట్టుకుంది. ఒక్కసారిగా చిన్నారి కేకలు వేయడంతో తండ్రి బైక్ ఆపి చూసేసరికి, మాంజా కోసుకుపోవడంతో మెడ భాగం నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కళ్ల ముందే కూతురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ తండ్రి రోదనలు మిన్నంటాయి. ఈ హృదయ విదారక ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిషేధం ఉన్నప్పటికీ చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇలాంటి ప్రమాదకర దారాలను వాడటం వల్ల సామాన్యుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

మొదటిపేజీ తరువాయి..

హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉండాలన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగాపేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు.





కేసులు నమోదు చేయడమే కాదు.. బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణెలి లక్ష్యంగా విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణెలి ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమానమని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.

## కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

మొదటిపేజీ తరువాయి..

కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అనేక ఐఈడీలు ఒకదాని తర్వాత ఒకటి పేలాయి. దీంతో జవాన్లు గాయపడ్డారు. వారిని ఆర్మీ హెలికాప్టర్‌లో రాయ్‌పూర్‌కు తరలించారు. వీరిలో 9 మంది డీఆర్‌జీ, మరొకరు కోబ్రా



బెటాలియన్‌కు చెందినవారు. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కర్రెగుట్టల్లో హైఅలర్ట్ ప్రకటించి కూంబింగ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. గతేడాది ఇదే ప్రాంతంలో 21 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించిన విషయం తెలిసిందే.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967